# నివాస్ న్యూస్

తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 392 ఎడిటర్ : బజ్జుర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, శనివారం.21.06.2025 పేజీలు :6 వెల : రూ.4

## రిపోర్టర్లు కావలెను


నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి




## భువనేశ్వరికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన సీఎం చంద్రబాబు.



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూన్ 20

భువనేశ్వరి ప్రేమే మా కుటుంబానికి బలం, పునాది. భువనేశ్వరి నా జీవితానికి వెలుగు.. భువనేశ్వరి నా జీవిత భాగస్వామిగా ఉన్నందుకు కృతజ్ఞుడిని వ్యాపారం, దాతృత్వం ఇలా అన్నింట్లో ఆమె నాయకత్వం మాకు స్ఫూర్తి సీఎం చంద్రబాబు

## 15 నుంచి 60 సంవత్సరాలలోపు వయసు ఉన్న మహిళలు తప్పకుండా మహిళా సంఘాల్లో చేరాలి



హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 20

మహిళా సంఘాల ఆర్థిక చేయూత కోసం ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు చేపడుతోంది పెట్రోల్ బంకులు, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు, బస్సులు, సోలార్ విద్యుత్ ఉత్పత్తి అవకాశాలను అందిస్తున్నాం ములుగు జిల్లాలోని జగ్గన్నపేట గ్రామం ఆశ్రమ జూనియర్ కళాశాల ప్రాంగణం లో కుట్టు మిషన్ ఉచిత శిక్షణ పొందిన మహిళలకు కుట్టు మిషన్, ధ్రువపత్రాలను అందజేసిన మంత్రి సీతక్క

## ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో కీలక పరిణామం




హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 20

అప్పటి డీజీపీ ఆదేశాలతోనే ఫోన్లు ట్యాప్ చేశానని అధికారులకు ప్రభాకర్ రావు చెప్పినట్లు సమాచారం ప్రభుత్వంలోని పెద్దలెవరూ తనకు తెలియదంటున్న ప్రభాకర్‌రావు తన పైఅధికారి అయిన డీజీపీ చెప్తేనే అన్నీ చేశానంటున్న ప్రభాకర్‌రావు 2023 నవంబర్ లో ఫోన్ ట్యాపింగ్ బాధితులను విచారిస్తున్న సిట్ 15 రోజుల్లో 615 ఫోన్‌లను ట్యాప్ చేసిన ప్రభాకర్ రావు ఐ.ఏ.ఎస్ లతో పాటు పలువురు పోలీస్ అధికారుల ఫోన్లనూ ట్యాప్ చేసిన ప్రభాకర్ రావు

## కడియం నల్లికుట్లోడు.. కొండా సురేఖ సంచలనం!



హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 20

కడియం శ్రీహరి నల్లికుట్లోడు అంటూ మంత్రి కొండా సురేఖ సంచలన కామెంట్స్ చేశారు. 'నేను మంత్రిగా ఉంటే నా ముందు కూర్చోవడానికి నామోషీగా ఫీల్ అవుతున్నాడు. అందుకే నా మంత్రి పదవి పోతుందంటూ తప్పుడు ప్రచారం చేపిస్తున్నాడు. సీఎంకు నామీద లేనిపోనివి చెబుతున్నాడు. ఆయన కూతురికి అదృష్టం ఉంది ఎంపీ అయ్యింది' అన్నారు.

## ప్రభుత్వ బడిలో కంప్యూటర్ శిక్షణకు శ్రీకారం



హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 20

మహిళలకు కుట్టు మిషన్లు, సర్టిఫికెట్ల పంపిణీతో సంబురం చదువుకున్న యవతకు ఉద్యోగ మేళాతో సంతోషం సంక్షేమం అభివృద్ధి సాధికారత ఇదీ నిజమైన పండుగ రాహుల్ గాంధీ గ జన్మదినం వేళ కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం ఇచ్చిన కానుక

## తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో యునైటెడ్ కింగ్‌డమ్ మాజీప్రధాన మంత్రి శ్రీ టోనీ బ్లెయిర్ తో సమావేశమయ్యారు.

ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 20

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్‌లోని కీలక అంశాలను పంచుకున్నారు. ఈ విజన్ డాక్యుమెంట్‌ను ప్రజా ప్రభుత్వం రెండవ వార్షికోత్సవం సందర్భంగా డిసెంబర్ 9, 2025న అధికారికంగా ఆవిష్కరించనున్నారు. టోనీ బ్లెయిర్ క్రియాశీల రాజకీయాల నుంచి తప్పుకున్న తర్వాత, ప్రపంచ నాయకుల విజన్, వ్యూహరచన, వాటి అమలుకు సహాయపడాలనే లక్ష్యంతో టోనీ బ్లెయిర్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ చేంజ్ ను స్థాపించారు. ప్రజా ప్రభుత్వం రూపొందించిన విజన్ అమలులో సహకరించడానికి రాష్ట్ర ప్రభుత్వం, టోనీ బ్లెయిర్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ చేంజ్ మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు నీటిపారుదల మరియు పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎంపీలు డాక్టర్ మల్లు రవి, రఘువీర్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు ఏపీ జితేందర్ రెడ్డి, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్, కార్యదర్శి గౌరవ్ ఉప్పల్ ఉన్నారు. తెలంగాణలో రైతులు, యువత, మహిళలు వంటి విభిన్న వర్గాల సామాజిక, ఆర్థిక అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పేర్కొన్నారు. తెలంగాణ కోర్ అర్బన్, సెమీ–అర్బన్, గ్రామీణ ప్రాంతాల వారీగా అభివృద్ధి కోసం సూక్ష్మ ప్రణాళికను సరికొత్తగా రూపొందిస్తున్నట్టు తెలిపారు.



సుస్థిరత సూత్రాలతో తెలంగాణ అభివృద్ధి ఎజెండా దృఢంగా ఉందని టోనీ బ్లెయిర్ ప్రశంసించారు. భారత్ ఫ్యూచర్ సిటీ, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ వంటి ప్రధాన కార్యక్రమాలపై టోనీ బ్లెయిర్ ప్రత్యేక ఆసక్తిని వ్యక్తం చేశారు.

## నేడు విశాఖకు రానున్న మోదీరెండు రోజుల షెడ్యూల్ ఇదే!

### అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పాల్గొనేందుకు విశాఖకు మోదీ

విశాఖ జిల్లా నివాస్ న్యూస్ జూన్ 20

ఈ సాయంత్రం భువనేశ్వర్ నుంచి ప్రధాని రాక రేపు ఉదయం ఆర్కే బీచ్‌లో యోగా దినోత్సవంలో పాల్గొననున్న ప్రధాని అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్లో పాల్గొనే నిమిత్తం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేడు విశాఖపట్నం రానున్నారు. రేపు విశాఖలోని ఆర్కే బీచ్‌లో జరగనున్న యోగా కార్యక్రమంలో ఆయన పాల్గొంటారు. ప్రధాని పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను అధికారులు పూర్తి చేశారు.

వివరాల్లోకి వెళితే, ప్రధాని మోదీ ఈ సాయంత్రం ఒడిశాలోని భువనేశ్వర్ నుంచి ప్రత్యేక విమానంలో బయలుదేరి, సాయంత్రం 6.40 గంటలకు విశాఖ విమానాశ్రయానికి చేరుకుంటారు. విమానాశ్రయం నుంచి ఆయన నేరుగా తూర్పు నౌకాదళ ప్రధాన కార్యాలయంలోని ఆఫీసర్స్ మెస్‌కు వెళతారు. అక్కడ ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర మంత్రి శ్రీనివాస్ వర్మ, పలువురు పార్లమెంట్ సభ్యులు ప్రధానికి స్వాగతం పలుకుతారు. రాత్రికి ప్రధాని తూర్పు నౌకాదళ అతిథి గృహంలో బస చేయనున్నారు.

రేపు ఉదయం అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమాల్లో ప్రధాని పాల్గొంటారు. ఉదయం 6.25 గంటలకు రోడ్డు మార్గంలో ఆర్కే బీచ్‌కు చేరుకుని... ఉదయం 6.30 నుంచి 7.50 గంటల వరకు యోగా విన్యాసాలు చేస్తారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, రాష్ట్ర మంత్రులు, శాసనసభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు కూడా పాల్గొంటారు. ఈ భారీ యోగా




ప్రదర్శనలో సుమారు 5 లక్షల మంది ప్రజలు పాల్గొంటారని అంచనా వేస్తున్నారు. యోగా కార్యక్రమం ముగిసిన అనంతరం మోదీ ప్రసంగిస్తారు.

యోగా కార్యక్రమం పూర్తయిన తర్వాత, ఉదయం 7.50 గంటలకు ప్రధాని ఆర్కే బీచ్ నుంచి బయలుదేరి ఈస్టర్న్ నేవల్ కమాండ్ ఆఫీసర్స్ మెస్‌కు వెళతారు. అక్కడ ఉదయం 8.15 నుంచి 11.15 గంటల వరకు పలు కార్యక్రమాలను ప్రధాని కోసం రిజర్వ్ చేసి ఉంచారు. అనంతరం ఉదయం 11.25 గంటలకు ఐఎన్ఎస్ పరేడ్ గ్రౌండ్ నుంచి హెలికాప్టర్‌లో విశాఖ విమానాశ్రయానికి చేరుకుని, 11.50 గంటలకు ప్రత్యేక విమానంలో ఢిల్లీకి తిరుగు ప్రయాణమవుతారు.

ఈ పర్యటన సందర్భంగా, ఇటీవలి పెహల్గాం ఉగ్రదాడిలో మరణించిన విశాఖ వాసి చంద్రమౌళి భార్యను ప్రధాని కలిసే అవకాశం ఉందని సమాచారం.

## చంద్రబాబును చర్చలకు పిలుస్తా రేవంత్

హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 20

రాజకీయంగా చచ్చిపోయిన బీఆర్ఎస్ గోదావరి నీళ్ల వివాదాన్ని పట్టుకుని మళ్లీ బతకాలని చూస్తోందని రేవంత్ రెడ్డి ఢిల్లీలో మీడియా ప్రతినిధులతో నిర్వహించిన ఇష్టాగోష్టిలో వ్యాఖ్యానించారు. హైకమాండ్‌తో చర్చల కోసం ఢిల్లీకి వచ్చిన ఆయన హైదరాబాద్ తిరుగు పయనం అయ్యే ముందు మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. చంద్రబాబు బనకచర్ల విషయంలో నేరుగా కేంద్రంతో సంప్రదింపులు జరిపుతున్నారని.. ప్రైమరీ ఫీజుబులిటీ రిపోర్టు కూడా ఇవ్వడంతోనే సమస్యలు వచ్చాయన్నారు. కేంద్రం వద్దకు వెళ్లే ముందు తెలంగాణతో చర్చలు జరిపి ఉంటే సమస్యలు వచ్చేవి కావన్నారు. ఈ అంశంలో తామే ఓ అడుగు ముందుకేస్తామని. ఏపీ ప్రభుత్వాన్ని చర్చలకు పిలుస్తామన్నారు. 23వ తేదీన కేబినెట్ సమావేశం ఉందని.. అప్పుడు నిర్ణయం తీసుకుంటామన్నారు. కేబినెట్ భేటీ తర్వాత ఏపీ సీఎంను బనకచర్ల విషయంలో చర్చలకు పిలిచే అవకాశాలు ఉన్నాయి. దిగువ రాష్ట్రమైన ఏపీకి హక్కులు ఉన్నాయని చంద్రబాబు అంటున్నారని.. అవే హక్కులు తెలంగాణకు ఉంటాయన్నారు. బనకచర్ల పేరు, అంచనాలు



మారాయని గతంలోనే .. 2016, 2018లో చంద్రబాబు ప్రభుత్వం రెండు జీవోల ద్వారా గోదావరి నీటిని తరలించే ప్రక్రియ ప్రారంభించిందన్నారు. దీనిపై వ్యాప్కోస్ కూడా నివేదిక ఇచ్చిందని గుర్తు చేశారు. అప్పుడు కేసీఆర్ సీఎం, హరీష్ రావు నీటి పారుదల మంద్రిగా ఉన్నారన్నారు. బనకచర్లపై చర్చల విషయంలో విమర్శలు వచ్చినా పట్టించుకోనని.. చర్చల ద్వారా పరిష్కరించుకుంటామన్నారు.

## ఎడ్‌సెట్ ఫలితాలు విడుదల

నివాస్ న్యూస్ ప్రతినిధి

గుంటూరు జిల్లా : రాష్ట్రవ్యాప్తంగా వివిధ కళాశాలలో బిఇడి కోర్సుల్లో ప్రవేశం కొరకు రాష్ట్ర ఉన్నత విద్యా మండలి, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల ఐదున నిర్వహించిన ఎడ్‌సెట్ –2025 ప్రవేశ పరీక్ష ఫలితాలను ఎడ్‌సెట్–2025 చైర్మన్, వైస్ ఛాన్సలర్ కె.గంగాధర్ రావు శుక్రవారం విడుదల చేశారు. ఈ పరీక్షకు మొత్తం 17,795 మంది దరఖాస్తు చేసుకోగా, 14,612 మంది పరీక్షలు హాజరయ్యారు. వీరిలో 14,527 మంది ఉత్తీర్ణత సాధించారు. 99.42 శాతం ఉత్తీర్ణత తోపాటు ప్రవేశం కొరకు అర్హత సాధించారని మీడియాకు గంగాధరరావు తెలిపారు. ఎపి ఎడ్‌సెట్ కన్వీనర్ ఎ.వి.వి.ఎస్.స్వామి మాట్లాడుతూ.. మ్యాథమెటిక్స్ మెథడాలజీ పరీక్షకు 5192 మంది దరఖాస్తు చేసుకోగా 4165 మంది హాజరయ్యారని, వీరిలో 4160 మంది అర్హత సాధించారు. ఫిజికల్ సైన్స్ మెథడాలజీలో 2050 మంది దరఖాస్తు చేసుకోగా 1654 మంది పరీక్షకు హాజరు కాగా 1651 మంది అర్హత సాధిం చారు.

# ప్రభుత్వ ఆదాయానికి గండి, పరోక్ష దోపిడీకి సిద్ధం!

## పంచాయతీ రాజ్ శాఖ చేతివాటం!




**సంగారెడ్డి , జూన్ 20,నివాస్ న్యూస్**

సంగారెడ్డి జిల్లా, మునిపల్లి మండలం, పెద్దచెల్మెడ గ్రామం లో 'ఏసీ 55 మెగావాట్లు, డిసి 65 మెగావాట్లు కెపాసిటీ కలిగి, దాదాపు 250 ఎకరాల విస్తీర్ణంలో నెలకొల్పబడి ఉండి పేరు ప్రఖ్యాతులు గాంచిన సోలార్ పవర్ ప్లాంట్ ప్రత్యేక్యత జిల్లా ప్రజలకు విదితమే. ఏదేమైనప్పటికీ ఈ సంస్థద్వారా పంచాయతీ / ప్రభుత్వానికి పన్నుల రూపంలో రావలసిన సొమ్ము బకాయిలు భారీ మొత్తంలోనే ఉన్నట్టు తెలుస్తుంది. పన్నుల రూపంలో రావలసిన భారీ మొత్తానికి కొంత మంది అక్రమార్కులు ఒక చీకటి ప్రణాళిక రచించినట్టు గ్రామస్తులు గుసగుసలాడుతున్నారు. గత 8 సవత్సరాలను నుండి ఈ సోలార్ సంస్థ ప్రభుత్వనికి పన్నులు బాకి పడినట్టు తెలుస్తుంది. సంబంధిత నోటీసులు జారీఅయినట్టు సమాచారం. చట్టం ప్రకారం నియమ నిబంధనలకు లోబడి పన్నులు చెల్లిస్తే భారీగా సొమ్ము చెల్లించవలసి వస్తుంది. కాబట్టి వక్రమార్గంలో ఆలోచన చేస్తే 'స్వామి కార్యము స్వకార్యము' అనే చందంగా పరిష్కారం లభించి సంబంధిత అధికారులు కూడా లాభపడొచ్చు అనే ఓక పరస్పర అవగాహనకు వచ్చినట్టునట్టు గ్రామస్తులు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. ఈ విషయం పట్ల జిల్లా కలెక్టర్ దృష్టి సారించి ప్రభుత్వ ఆదాయానికి గండి పడకుండా కట్టడి చెయ్యాలని గ్రామ ప్రజలు ఆశిస్తున్నారు.

# సేవాలాల్ సేన చలో హైదరాబాద్ కరపత్ర ఆవిష్కరణ

## బంజారాలు ఏకమవ్వాలి: రాష్ట్ర కో కన్వీనర్ బానోతు హుస్సేన్ నాయక్,జిల్లా అధ్యక్షులు శివ నాయక్



**నివాస్ న్యూస్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు శివ నాయక్ అధ్యక్షతన చలో హైదరాబాద్ కరపత్ర ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర కో కన్వీనర్ బానోతు హుస్సేన్ నాయక్ హాజరై మాట్లాడుతూ ఈ నెల జూన్ 26న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే సేవాలాల్ సేన రాష్ట్ర మహాసభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ ఉద్యోగ సంఘం రాష్ట్ర నాయకులు సపావత్ బాలకృష్ణ చౌహాన్, జిల్లా ప్రధాన కార్యదర్శి లచ్చు నాయక్ తదితరులు పాల్గొన్నారు

# పాస్టర్ వ్యాఖ్యలపై మండిపడ్డ బండి సంజయ్



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 20**

తెలంగాణ ఇటీవల ఓ పాస్టర్ బజారు మహిళలే మల్లె పువ్వులు పెట్టుకుంటారు అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి బండి సంజయ్ తీవ్ర ఆగ్రహం చేశారు. మహిళలను అవమానపరిచేలా మత ప్రబోధకులు మాట్లాడటం సిగ్గుచేటన్నారు. దీనిపై తెలుగు రాష్ట్రాల మహిళలు ఫిర్యాదు చేయడం గర్వించదగ్గ విషమయన్నారు. ఇలాంటి వ్యాఖ్యలను చేసిన వారిని కఠినంగా శిక్షించాలని చెప్పారు. మతాన్ని అడ్డుపెట్టుకుని మహిళలను అవమానిస్తే సహించమని పేర్కొన్నారు.

# ఉప్పొంగిన అభిమానం జన సంద్రోహంగా మారిన ఆత్మకూరు పట్టణం

## ఘనంగా స్వాగతం పలికిన ఆత్మకూర్ కాంగ్రెస్



**నివాస్ న్యూస్ ప్రతినిధి.**

మా పార్టీ నాయకులు కార్యకర్తలు బ్రోకర్లు కాదు లీడర్లు మంత్రి మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం పూర్తి పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటిసారిగా మొత్తం నియోజకవర్గంలోని ఆత్మకూరు మండల కేంద్రానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పరిశ్రమ అభివృద్ధి మత్స్య క్రీడలు మరియు యువజనుల శాఖ మంత్రివర్యులు డా" వాకిటి శ్రీహరి కి ఘనంగా స్వాగతం పలికిన ఆత్మకూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తమ అభిమాన నాయకుడు మండల కేంద్రానికి మంత్రి హోదాలో మొదటిసారిగా విచ్చేస్తున్న సందర్భంగా మొదటగా చెర్ల పరమేశ్వరునికి పూజలు నిర్వహించిన అనంతరం చౌరస్తాలోని గాంధీజీ, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసిన గౌరవ మంత్రివర్యులు అనంతరం మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ర్యాలీగా చౌరస్తా నుండి బయలుదేరి పట్టణంలోని సాయి తిరుమల ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు ప్రోసిడింగ్లను అందజేసిన గౌరవ మంత్రివర్యులు అనంతరం గౌరవ మంత్రివర్యులు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లను అందజేస్తామని అందులో భాగంగా మా కాంగ్రెస్ పార్టీ నాయకులు కానీ కార్యకర్తలు కానీ లబ్ధిదారులతో సింగల్ రూపాయి కూడా తీసుకోకుండా ఇందిరమ్మ ఇండ్లను పేదోళ్లకు అందేలా చేస్తున్నారని,మా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు బ్రోకర్లు గా కాకుండా లీడర్లుగా నిత్యం ప్రజలకోసం పని చేస్తున్నారాని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు,అభిమానులు, తదితరులు పాల్గోన్నారు

# కొత్తగూడెంలో పాసుపోర్టు సేవా కేంద్రం ఏర్పాటు చేయాలి :పాల్వంచ టౌన్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ నూకల రంగారావు.



**నివాస న్యూస్ పాల్వంచ**

పాల్వంచ మండలం కరకవాగు వద్ద రైల్వేస్టేషన్ ఏర్పాటుకు కృషి చేయాలనీ.. పార్లమెంట్ సభ్యులు రఘురామ్ రెడ్డి కి విజ్ఞప్తి చేసిన పాల్వంచ టౌన్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ నూకల రంగారావు. చుంచుపల్లి మండల పర్యటన లో వున్న ఎంపీ ఆర్.రఘురామ్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి కొత్తగూడెంలో పాస్ పోర్ట్ సేవాకేంద్రం మరియు పాల్వంచ కరకవాగు వద్ద రైల్వేస్టేషన్ ఏర్పాటు చేయాలని పాల్వంచ టౌన్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ నూకల రంగారావు ఎంపీని కోరారు. రైల్వే స్టేషన్ ఏర్పాటు వల్ల అనేక ప్రాంతాలకు అనుసంధానం ఏర్పడుతుందని, అదేవిధంగా పాస్పోర్ట్ ఆఫీస్ ఏర్పాటు చేయడం ద్వారా జిల్లా విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుందని, ఆ దిశగా కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# కేజీబీవి పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం కృష్ణ మండల కేంద్రంలోని కేజీబీవి పాఠశాలను శుక్రవారం కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇప్పటి వరకు పాఠశాలకు వచ్చిన విద్యార్థుల సంఖ్యను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం వంటగదిని పరిశీలించి మెనూ ప్రకారం నాణ్యమైన, శుచి శుభ్రతతో కూడిన ఆహారం అందించాలని చెప్పారు. ఫుడ్ కమిటీ ఏర్పాటు చేసి ఆహారం తనిఖీ చేయాలని అన్నారు. నీటిని వృథా చేయరాదని, కొళాయిలు బిగించాలని సూచించారు.

# 23న ఒంగోలులో యువత పోరు

మార్కాపురం :**నివాస్ న్యూస్ ప్రతినిధి** రాష్ట్రంలో ఎన్నో హామీలు ఇచ్చి అధికారం లోకి వచ్చిన కూటమి పాలకులు ఆ హామీలు అమలు చేయడంలో విఫలమయ్యారని వైసిపి మార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు ఆరోపించారు. యువతకు అండగా నిలిచేందు కు ఈ నెల 23వ తేదీన ఒంగోలులో నిర్వహించే యువత పోరులో నిరుద్యోగ యువతీ యువకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో యువత పోరు పోస్టర్ ఆవిష్కరణలో ఆయన పాల్గొన్నారు. పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగారాంబాబు మాట్లాడుతూ నిరుద్యోగులకు నెలకు రూ. 3 వేలు ఇస్తామని చంద్రబాబు చెప్పడం జరిగిందన్నారు. కూటమి పాలనకు ఏడాది పూర్తయినా నిరుద్యోగ భృతి గురించి మాట్లాడటం లేదన్నారు. ఇచ్చిన హామీకి ఏడాది దాటిందని,ఒక్కో నిరుద్యోగి ఇప్పటి వరకు రూ. 36 వేలు నష్టపోయాడని అన్నారు.

# లంబాడి లకు మంత్రి పదవి ఇవ్వకపోవడంలో రేవంత్ రెడ్డి కి కుట్ర ఎందుకు ?.....



ములుగు జిల్లా జూన్, 20 నివాస్ న్యూస్ ప్రతినిధి:- ములుగు జిల్లా కేంద్రం లో లంబాడి న్యాయ వేదిక సమావేశానికి సామాజిక న్యాయ వేదిక ములుగు జిల్లా అధ్యక్షులు పోరిక శ్యామల్ నాయక్ అధ్యక్షత వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన లంబాడా న్యాయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు దేవా నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత లంబాడి లకు మంత్రి పదవి రాకుండా కుట్ర చేసిన ఏకైక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని దేవా నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు తెలంగాణ రాష్ట్రం లో 35లక్షల లంబాడి జనాభా ఉన్నది ఇందిరా గాంధి కాలము నుండి కాంగ్రెస్ ప్రభుత్వం లో లంబాడి లకు మంత్రి వర్గం లో ప్రాధాన్యత ఇచ్చారు కోట్ల విజయ భాస్కర రెడ్డి కాలం లో జగన్ నాయక్ రాజ శేఖర్ రెడ్డి పాలన లో రెడ్యా నాయక్ ఎన్ టీ అర్ చంద్ర బాబు పాలన లో చందు లాల్ కు కేసీఆర్ పాలన లో సత్యవతి రాథోడ్ లు మంత్రులు మన్మోహన్ సింగ్ ప్రధాన మంత్రిగా కేంద్ర మంత్రి గా బలరాం నాయక్ లకు ప్రాధాన్యత లభించినది కే సి ఆర్ కుటుంబ పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేసి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడానికి లంబాడీల శ్రమ చెమట దాగి ఉన్న ది 6% జనాభా కలిగిన లంబాదిలకు మంత్రి పదవి రాక పోవడానికి రేవంత్ రెడ్డి ప్రత్యేక కుట్ర దాగి ఉ ందని దేవా నాయక్ ఆగ్రహం వ్యక్తం చేశారు ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని లంబాడి లకు మంత్రి పదవి ఇప్పించాలని రాష్ట్రం లో 3 % జనాభా లేని రెడ్డి సామాజిక వర్గానికి ఇన్ని ముఖ్య మైన మంత్రి పదవులు ఎందుకని దేవా నాయక్ ప్రశ్నించారు ఈ కార్యక్రమం లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి (బబ్లూ ) బాలాజీ నాయక్ రమేష్ నాయక్ శ్యాం నాయక్ పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాదంలో మరణించిన వ్యక్తి కుటుంబానికి కోటి రూపాయల క్లెయిమ్:భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్

## జీవిత బీమా చేయండి ధీమాగా ఉండండి టాటా ఏఐఏ టర్మ్ ఇన్సూరెన్స్ ద్వారా జీవిత భద్రత:సతీష్ జక్కుల, టాటా ఏ ఐ ఏ కొత్తగూడెం బ్రాంచ్ మేనేజర్

**నివాస్ న్యూస్ కొత్తగూడెం**




తన్నీరు అనిల్ కుమార్ రోడ్డు ప్రమాదంలో ఆకస్మిక మృతితో ఆయన కుటుంబం తీవ్ర విషాదానికిలోనైంది. ఈ మేరకు ముందుగా తీసుకున్న టాటా ఏ ఐ ఏ టర్మ్ ఇన్సూరెన్స్ పాలసీ ద్వారా కుటుంబానికి ఆర్థికంగా భారీ భద్రత లభించింది. అనిల్ కుమార్ సెప్టెంబర్ 2022న టాటా ఏ ఐ ఏ ద్వారా వార్షిక ప్రీమియంగా రూ. 28,761/- చెల్లించి టర్మ్ పాలసీ తీసుకున్నారు. 13 డిసెంబర్ 2024న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం తోగ్గుడెం గ్రామం దగ్గర జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆయన ప్రాణాలు కోల్పోయారు. అయన నామినీగా ఉన్న తన్నీరు నాగలక్ష్మి జనవరి 8న క్లెయిమ్ ప్రక్రియ కొత్తగూడెం బ్రాంచ్ నందు ప్రారంభించారు. అవసరమైన డాక్యుమెంట్లు సమర్పించిన అనంతరం మార్చి 28, 2025న క్లెయిమ్ మొత్తం రూ. 1,00,00,000/- (ఒక కోటి)వారి ఖాతాలోకి జమ చేయబడింది. పాలసీ తీసుకున్న మూడు సంవత్సరాలలోనే అనుకోని రోడ్డు ప్రమాదంలో మరణించినప్పటికీ కోటి రూపాయల ఇన్సూరెన్స్ డబ్బులను నామిని అయినటువంటి తన్నీరు నాగలక్ష్మి అకౌంట్లో జమ చేయడం జరిగింది. టర్మ్ ఇన్సూరెన్స్ ప్రాముఖ్యత: టాటా ఏ ఐ ఏ లైఫ్ ఇన్సూరెన్స్ కొత్తగూడెం బ్రాంచ్ మేనేజర్ సతీష్ జక్కుల ఒక సాధారణ ప్రీమియంతో అకాల మరణంలో కుటుంబానికి కోట్లలో భద్రత అందేలా టర్మ్ ఇన్సూరెన్స్ పనిచేస్తుంది అని అన్నారు. ప్రతి కుటుంబ నేత జీవిత భద్రతకు ఈ కాలంలో టర్మ్ బీమా తప్పనిసరి. ఈ ఉదాహరణ పాలసీ తీసుకున్న మూడేళ్లలో ఆక్సిడెంట్ ద్వారా మరణించిన వ్యక్తి కుటుంబానికి కోటి రూపాయల బీమా ఇవ్వడం జరిగింది, మీకు బీమా విషయంలో ఎలాంటి అపోహలు ఉన్న తొలగించడానికి మేము రెడీగా ఉన్నాము అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ ఎంప్లాయిూస్ రాహుల్ వెంకటేష్,డెవలప్మెంట్ ఆఫీసర్ (బి ఏ)కొచ్చెర్ల కమలరాణి,తదితరులు పాల్గొన్నారు. టర్మ్ పాలసీ గురించి అవగాహన పెంచేలా ఈ ఉదాహరణ నిలుస్తుందని వారు అభిప్రాయపడ్డారు.

# ప్రభుత్వ భూములను గుర్తించి ఆక్రమణల నుండి కాపాడాలని మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి తహసీల్దార్లకు సూచించారు.....






మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాజూన్, 20 నివాస్ న్యూస్ ప్రతినిధి:- జిల్లాలోని ప్రభుత్వ భూములను గుర్తించి ఆక్రమణల నుండి కాపాడాలని మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి తహసీల్దార్లకు సూచించారు. శుక్రవారం మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ వీసీ హాల్ లోరెవెన్యూ భూసమస్యల పై జిల్లా అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డితో కలిసి జిల్లా కలెక్టరు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ జిల్లాలోని ఆక్రమణలకు గురైన ప్రభుత్వ భూములను గుర్తించి వాటిని కాపాడేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని తహసీల్దార్లను ఆదేశించారు. మండలాల వారీగా భూ సమస్యల పై వివరంగా తహసీల్దార్లను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ప్రభుత్వ భూముల భూ వివాదాం, ఆక్రమణలకు గురైన సమస్యల పై కోర్టులో ఉన్న కేసులు ప్రస్తుతం ఏ స్థితిలో ఉన్నవని వివరంగా విచారించారు. ఒక్కొక్క కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను తహసీల్దార్లతో అడిగి తెలుసుకున్నారు. భూ సమస్యల పరిష్కారానికి అవసరమైన సలహాలను, సూచనలకు కలెక్టరు అధికారులకు అందించారు. ఈ కార్యక్రమంలో లా ఆఫీసర్ చంద్రావతి, మల్కాజిగిరి ఆర్డిఓ శ్యాంప్రకాష్, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రపతికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన మోదీ!



**ఢిల్లీ హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 20**

భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పుట్టినరోజు సందర్భంగా ప్రధాని మోదీ శుభాకాంక్షలు తెలిపారు. ఆమె జీవితం నాయకత్వం కోట్లాది మందికి స్ఫూర్తినిస్తాయని ప్రజా సేవ, సామాజిక న్యాయం పట్ల ఆమె నిబద్ధత ఆశను, బలాన్ని ఇస్తుందని పేర్కొన్నారు. పేదలు అణగారిన వర్గాల కోసం ఆమె చేసిన కృషి మరువలేనిదని అన్నారు.

# విశాఖలో రేపు 'యోగాంధ్ర'. ఏర్పాట్లు మామూలుగా లేవు మరి!

**విశాఖలో జూన్ 21న 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం**
**హాజరుకానున్న ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్**
**సాగర తీరంలో 5 లక్షల మందితో యోగాసనాలు, ప్రపంచ రికార్డు లక్ష్యం**
**ఆర్కే బీచ్ నుంచి భోగాపురం వరకు 34 కిలోమీటర్ల మేర కార్యక్రమం**
**రూ.62 కోట్ల వ్యయంతో ఏర్పాట్లు, పటిష్ట భద్రతా చర్యలు**
**వర్షం వస్తే ప్రత్యామ్నాయంగా ఏయూ ఇంజినీరింగ్ కళాశాల మైదానం సిద్ధం**

**విశాఖ జిల్లా నివాస్ న్యూస్ జూన్ 20**

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని "యోగాంధ్ర 2025" కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోంది. జూన్ 21వ తేదీన (శనివారం) విశాఖ సాగర తీరంలో జరగనున్న 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలకు సర్వం సిద్ధమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హాజరుకానున్నారు. ఆయనతో పాటు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కూడా యోగాసనాలు వేయనున్నారు. సుమారు 5 లక్షల మంది ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని, తద్వారా ప్రపంచ రికార్డు సృష్టించాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు.

సాగర తీరం వెంబడి అపూర్వ ఘట్టం

ఈ మెగా ఈవెంట్ కోసం విశాఖ ఆర్కే బీచ్‌లోని కాళీమాత ఆలయం నుంచి విజయనగరం జిల్లా భోగాపురం వరకు సుమారు 34 కిలోమీటర్ల తీర ప్రాంతాన్ని యోగా వేదికగా తీర్చిదిద్దారు. బీచ్ రోడ్డులో మొత్తం 326 కంపార్ట్‌మెంట్లను ఏర్పాటు చేశారు. ప్రతి 40 అడుగులకు ఒక చిన్న వేదికను నిర్మించారు. ఈ ఏర్పాట్ల దృష్ట్యా, శుక్రవారం (జూన్ 20) నుంచే బీచ్ రోడ్డులో వాహనాల రాకపోకలను పూర్తిగా నిలిపివేశారు. కార్యక్రమంలో పాల్గొనేవారికి ముందుగానే రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేసి, క్యూఆర్ కోడ్ ద్వారా ప్రవేశం కల్పిస్తారు. ప్రతిఒక్కరికీ ఉచితంగా యోగా మ్యాట్, టీ షర్టులు అందజేస్తారు.

రూ.62 కోట్లతో విస్తృత ఏర్పాట్లు

సుమారు 62 కోట్ల రూపాయల భారీ బడ్జెట్‌తో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. పాల్గొనేవారి సౌకర్యార్థం 3 వేల తాత్కాలిక మరుగుదొడ్లను ఏర్పాటు చేశారు. ప్రతి ఐదు కంపార్ట్‌మెంట్‌లకు ఒక వైద్య శిబిరాన్ని, ప్రధాన వేదిక వద్ద పది పడకల తాత్కాలిక ఆసుపత్రిని సిద్ధం చేశారు. ప్రజల తరలింపు కోసం 3,600 ఆర్టీసీ బస్సులతో పాటు 7,295 ప్రైవేటు బస్సులను ఏర్పాటు చేశారు.

వర్షం వచ్చినా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు

ఒకవేళ శనివారం వర్షం కురిస్తే, కార్యక్రమానికి అంతరాయం కలగకుండా ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ మైదానంలో సుమారు 20 వేల మంది గిరిజన విద్యార్థులతో ప్రత్యేక యోగా కార్యక్రమం కూడా జరగనుంది. ఇక్కడ కూడా పది పడకల ఆసుపత్రిని




నిర్మించారు.

భద్రత, పర్యవేక్షణ

ప్రధాని పర్యటన నేపథ్యంలో విశాఖలో కనీవినీ ఎరుగని రీతిలో భద్రతా ఏర్పాట్లు చేశారు. మొత్తం 10 వేల మంది పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు, బీచ్ రోడ్డు వెంబడి 2 వేల సీసీ కెమెరాలను అమర్చారు. కార్యక్రమ పర్యవేక్షణకు 26 మంది ప్రముఖ యోగా గురువులు, 1500 మంది శిక్షకులు, 6300 మంది వాలంటీర్లు సేవలందించనున్నారు. తూర్పు నౌకాదళం కూడా ఈ కార్యక్రమంలో పాలుపంచుకుంటోందిబీ వారి ఆధ్వర్యంలో 11 యుద్ధ నౌకలపై యోగా సాధన చేయనున్నారు. ప్రధాని మోదీ కాన్వాయ్ కోసం ఐఎన్ఎస్ డేగ నుంచి కమాండ్ గెస్ట్ హౌస్ వరకు పోలీసులు ఇప్పటికే ట్రయల్ రన్ నిర్వహించారు.

ఈ కార్యక్రమం ద్వారా గిన్నిస్ రికార్డు సృష్టించేందుకు సిద్ధంగా ఉన్నామని రాష్ట్ర మంత్రి నారాయణ తెలిపారు. ప్రధాని మోదీ పర్యటనకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, యోగా కార్యక్రమం కోసం బీచ్ రోడ్డు పరిసర ప్రాంతాల్లో పారిశుధ్య సిబ్బందిని కూడా సిద్ధంగా ఉంచామని ఆయన వివరించారు. ఈ అపూర్వ ఘట్టం ద్వారా యోగా ప్రాముఖ్యతను ప్రపంచానికి చాటడమే లక్ష్యమని నిర్వాహకులు పేర్కొన్నారు.

# ఈ నెలాఖర్ లోగా ఇందిరమ్మ ఇళ్లను 100 శాతం గ్రౌండింగ్ చూపించాలి

**... జిల్లా గృహ నిర్మాణ సంస్థ అధికారులకు**
**...మేడ్చల్ జిల్లా కలెక్టర్ మను చౌదరి ఆదేశం**





మేడ్చల్ జిల్లా జూన్ 20నివాస్ న్యూస్ ప్రతినిధి: మేడ్చల్ జిల్లాకు మంజూరైన 1,409 ఇందిరమ్మ ఇళ్ల గ్రౌండింగ్ ను నెలాఖరు లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ మనుచౌదరి జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారులను ఆదేశించారు. ఇందుకు గాను గృహ నిర్మాణ శాఖ ఇంజినీర్లు ఇంటింటా తిరిగి గ్రౌండింగ్ జరిపించాలన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్లో కలెక్టర్ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పై ఆ శాఖ అధికారులతో సమీక్షించారు. సమావేశంలో కలెక్టర్ మను చౌదరి మాట్లాడుతూ, ఇప్పటి వరకు జిల్లాకు మంజూరైన ఇళ్లను 10 రోజుల్లోగా వంద శాతం గ్రౌండింగ్ జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. కాగా, జిల్లాకు 1409 ఇళ్లు మంజూరు కాగా అందులో 516 ఇళ్లు ఇప్పటి వరకు గ్రౌండింగ్ జరిగాయని, ఇంకా 900 ఇళ్లు గ్రౌండింగ్ కావాల్సి ఉందని జిల్లా గృహ నిర్మాణ సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ రమణ మూర్తి కలెక్టర్ కు వివరించగా, కలెక్టర్ స్పందిస్తూ, గ్రౌండింగ్ కు మిగిలిన 900 ఇళ్లను 8 మంది ఏ.ఈ లు ఒక్కొక్కరికీ 125 ఇళ్ల చొప్పున బాధ్యత ఇచ్చి ఇంటింటికి తిరిగి వచ్చే వారంలోగా గ్రౌండింగ్ జరిపించేలా చూడాలని ఆదేశించారు. అలాగే, జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలలో ఉన్న , స్థానిక కోటా కు సంబంధించిన వెయ్యి 2 – బి.హెచ్.కే ఇళ్లను కూడా ఎల్ – 2 జాబితాలో ఉన్న వారికి కేటాయించాలని కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా, డబ్బులు లేక ఇందిరమ్మ ఇళ్ల బేస్మెంట్ నిర్మాణం చేయలేక పోతున్న వారికి మహిళా సంఘాలలో చేర్పించి, వారికి లక్ష రూపాయల రుణాలు మంజూరు చేర్పించడం ద్వారా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేసుకునేలా కూడా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మను చౌదరి గృహ నిర్మాణ సంస్థ అధికారులు లబ్ధిదారులు, ఇంజనీర్లకు సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ రాధికా గుప్త, జిల్లా హౌసింగ్ పీ.డీ రమణ మూర్తి లు,డి ఇ లు,ఎయి ఇంజినీర్లు పాల్గొన్నారు.

# 31.03.2025 తో ముగిసిన సంవత్సరానికి గాను ఐ డి ఓ సీ మేడ్చల్ మల్కాజ్‌గిరిలో 20.06.2025 న డీసీసీ మరియు డి ఎల్ ఆర్ సీ సమావేశాన్ని నిర్వహించాము.






మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జూన్, 20నివాస్ న్యూస్ ప్రతినిధి:– ఈ సమావేశానికి ఏ డిసి రాధిక గుప్తా ఐ.ఏ.ఎస్., అర్ బీ ఐ ఎల. ఎల్ దడీ ఓ దేబోజిత్ భారువా, నాబార్డ్ డి డి ఎమ్ శ్రీ అఖిల్ పున్న, కెనరా బ్యాంక్ జిల్లా కోఆర్డినేటర్ మనోజ్ మీనా మరియు డీఅర్ డి ఓ సాంబశివ రావు , మరియు వారి పీ ఓ లు లత, ప్రభాకర్ డీఐసీ ఈ ఈ కే రఘునాథ్ మరియు పీఎంఫమ్ పీ ఓ అమర్ సింగ్, ఏసీ కార్పొరేషన్ ఈడీ బాబు మోసెస్ , నాబార్డ్ ఏ ఐఫ్ ఇంచార్జ్ మ్ భుజంగ రావు , మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా ఎఫ్ ఎల్సీ కౌన్సిలర్ సుధాకర్, మెప్మా పీడీ అనిల్ , అన్ని బ్యాంకుల జిల్లా కంట్రోలర్లు మరియు కోఆర్డినేటర్లు సమావేశంలో చురుకుగా పాల్గొన్నారు. 2024–25 ఆర్థిక సంవత్సరానికి ప్రాధాన్యతా రంగ రుణాల కింద చెల్లింపుల సాధన పనితీరు, ప్రభుత్వ ప్రాయోజిత పథకాలు, అన్ని బ్యాంకుల బకాయిలు మరియు సీడీ నిష్పత్తులపై సమీక్ష జరిగింది. ప్రాధాన్యతా రంగ రుణాల కింద లక్ష్యంలో 163% సాధించినందుకు అర్ బీ ఐ బీఐ ఎల్ డీఓ

నాబార్డ్ డి డీ మ్ అన్ని బ్యాంకులు మరియు లైన్ విభాగాలను అభినందించారు మరియు అభినందించారు,2025–26 ఆర్థిక సంవత్సరానికి వార్షిక క్రెడిట్ ప్లాన్ పుస్తకాన్ని ఈ సందర్భంగా ఏ డీసీ మేడమ్ విడుదల చేశారు.సీ శివ ప్రసాద్ ఎల్ డీ ఎమ్ మేడ్చల్ మల్కాజ్‌గిరి...

# మాగనూర్ మండల కేంద్రంలో రోడ్డు ప్రమాదం



నివాస్.న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం.మాగనూరు మండల కేంద్రంలో శుక్రవారం రోడ్డు ప్రమాదం. రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మహిళ రాయచూర్ గ్రామానికి చెందిన వరలక్ష్మి.60.గా గుర్తించినట్లు ఎస్సై అశోక్ బాబు తెలిపారు. ఈ ప్రమాదంలో రాజేష్ గౌడ్, వినోద్ గౌడ్ కు తీవ్ర గాయాలు కాగా చికిత్స నిమిత్తం మహబూబ్ నగర్ ఆసుపత్రికి తరలించారు. కారు–బొలెరో ఢీకొట్టుకోవడంతో ఈ ప్రమాదం జరిగింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# భారత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు

**యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి సూర్య**




**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 20**

వారు సంపూర్ణ ఆయురారోగ్యాలతో, సుదీర్ఘ జీవనం సాగించాలని ఆకాంక్షిస్తు వారి మార్గదర్శనం దేశాన్ని ఎల్లప్పుడూ ముందుకు నడిపించాలని కోరుకుంటున్నానులి

# విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగే విధంగా ప్రోత్సహించాలి: డిఈఈ మధుకర్

**జనరల్ నాలెడ్జ్ పుస్తకాలు, పండ్ల మొక్కలను వితరణ**
**చేసిన డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మధుకర్**
**పర్యావరణాన్ని పరిరక్షించడం అందరూ బాధ్యత**

**నివాస్ న్యూస్ అశ్వాపురం**

భద్రాద్రి జిల్లా అశ్వాపురం మండలం గోందిగూడెం ప్రభుత్వ గిం.సం ఆశ్రమ పాఠశాల నందు గిరిజన సంక్షేమ శాఖ పాల్వంచ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టి మధుకర్ ఫలాలను నిచ్చే మొక్కలను, మరియు 20 జనరల్ నాలెడ్జ్ పుస్తకాలను వితరణ చేశారు. అనంతరం పాఠశాల హెచ్ఎం, ఇంజనీరింగ్ శాఖ అధికారులు, పాఠశాల సిబ్బంది కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మధుకర్ మాట్లాడుతూ ప్రకృతి హరిత దీక్ష భావితరాల రక్ష అంటూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని, నాటడమే కాకుండా వాటిని సంరక్షించాలని సూచించారు. మొక్కలు ఎదిగి ఎలాగైతే ఫలాలు ఇస్తాయో అదేవిధంగా విద్యార్థులు భవిష్యత్తు కూడా ఉన్నత స్థానాలను ఎదిగే విధంగా కృషి చేయాలని సూచించారు. కృషి చేయాలని అనంతరం విద్యార్థులకు 20 జనరల్ నాలెడ్జ్ పుస్తకాలను వితరణ చేశారు. రాబోవు రోజుల్లో కాంపిటీషన్ ఎక్కువగా ఉంటుంది కాబట్టి





లైబ్రరీ ఈ పుస్తకాలను ఉంచి వారానికి ఒక పేజీ అయినా పూర్తిగా నేర్చుకునే విధంగా ప్రోత్సహించాలని, ప్రతి తరగతి ఉపాధ్యాయుడు సిబ్బంది బాధ్యత తీసుకోవాలని సూచించారు. పాఠశాల హెచ్ ఎం చందు, బోధన భోదేనేతర సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# హెచ్ఐవి నుంచి రక్షణకు కొత్త ఔషధం




**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 20**

హెచ్ఐవి.పై జరుగుతున్న పోరులో ముందడుగు పడింది. యెజ్టుగో పేరుతో lenacapavir రూపొందించిన ఇంజెక్షన్కు USFDA ఆమోదం తెలిపింది. ఏడాదిలో 2 సార్లు ఈ ఇంజెక్షన్ తీసుకున్న వారిలో HIV తగ్గింది. పెద్దలు, కౌమారదశలో ఉన్నవారు దీనిని ఉపయోగించడానికి ఆమోదం లభించింది. ఇది తీసుకున్నవారిలో ఎక్కువ మందికి HIV–నెగటివ్ వచ్చిందని క్లినికల్ ట్రయల్ డేటా పేర్కొంది. అధికారికంగా ధర ప్రకటించనప్పటికీ 25,000 డాలర్లుగా ఉండొచ్చని అంచనా.

# ఇవాళ ఇరిగేషన్ ఇంజనీర్ నూనె శ్రీధర్ ను కస్టడికి తీసుకోనున్న ఏసీబీ అధికారులు!




**హైదరాబాద్, నివాస్ న్యూస్ జూన్ 20**

ఐదు రోజులపాటు కస్టడీకి అనుమంతించిన నాంపల్లి ఏసిబి కోర్ట్ చంచల్గూడా జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్న నూనె శ్రీధర్ ఆదాయానికి మించి ఆస్తుల కేసులో అరెస్టై చంచల్గూడా చేల్లో రిమాండ్ ఖైదీగా ఉన్న శ్రీధర్ కాళేశ్వరం ప్రాజెక్టులో కీలకంగా పనిచేసిన నూనె శ్రీధర్

# నేడు 'మావో' బంద్ ములుగు ఏజెన్సీలో హై





**నూగురు వెంకటాపురం నివాస్ న్యూస్ జూన్ 20**

కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్కు నిరసనగా నేడు మావోయిస్టు పార్టీ తెలుగు రాష్ట్రాల బందకు పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. దీంతో ములుగు ఏజెన్సీలోని ఛత్తీస్గఢ్ సరిహద్దు మండలాలైన వాజేడు, వెంకటాపురం పరిధిలో పోలీసులు అలర్ట్ అయ్యారు. ఛత్తీస్గఢ్ నుంచి తెలంగాణలోకి వచ్చే వాహనాలపై ప్రత్యేక నిఘా పెట్టారు. కాగా, గురువారం భద్రాద్రి ఎస్పీ ఎదుట 12 మంది మావోలు లొంగిపోయిన విషయం తెలిసిందే.

# మారేడుమిల్లి ఎన్ కౌంటర్ లో నేలకొరిగిన మావోయిస్టు అగ్రనేత గాజర్ల రవి గౌడ్ ముగిసిన అంత్యక్రియలు

**ప్రభుత్వంతో శాంతి చర్చల ప్రతినిధిగా ఉన్న రవి**

**శోకసంద్రంలో కుటుంబసభ్యులు, బంధుమిత్రులు**

**కుటుంబమంతా ఉద్యమంతోనే గాజర్ల రవిపై 25 లక్షల రివార్డ్**





వరంగల్ నివాస్ న్యూస్ ప్రతినిధి జూన్ 20

ఆంధ్రప్రదేశ్‌లోని అల్లూరి సీతారామరాజు జిల్లాలోని మారేడుమిల్లి అడవుల్లో పోలీసులకు, సీపీఐ (మావోయిస్ట్) పార్టీ కార్యకర్తలకు మధ్య జరిగిన కాల్పుల్లో ఒక కేంద్ర కమిటీ సభ్యుడు సహా ముగ్గురు మావోయిస్టులు బుధవారం మృతి చెందారు. ఏజెన్సీలోని మారేడుమిల్లి అడవుల్లో జరిగిన ఎన్ కౌంటర్ లో ఇరువురు మావోయిస్టు నేతలు నేలకొరిగారు. మావోయిస్టు పార్టీకి ఇది కోలుకోలేని దెబ్బగా పోలీసులు భావిస్తున్నారు. ఇటీవల ఓఏబీలో మావోయిస్టులు, పోలీసులకు మధ్య ఎన్ కౌంటర్లు జరిగి అటు పోలీసులు, ఇటు మావోయిస్టులు ప్రాణాలు కోల్పోతున్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి అడవుల్లో బుధవారం (2025 జూన్ 18న) తెల్లవారుజామున భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య భారీ ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు మావోయిస్టు నేతలు మృతి చెందారు. వీరిలో గాజర్ల రవి (ఎలియాస్ ఉదయ్), వెంకట రవి లక్ష్మీ చైతన్య (ఎలియాస్ అరుణ), అంజు అనే మావోయిస్టు ఉన్నారు. ఈ ఘటన ఆంధ్ర–ఒడిశా సరిహద్దు ఏఓబి ప్రత్యేక జోనల్ కమిటీకి తీవ్ర ఎదురుదెబ్బగా పోలీసులు భావిస్తున్నారు.

అడ్డతీగల ఎన్‌కౌంటర్ మావోయిస్టు పార్టీపై గణనీయమైన ప్రభావం చూపనుంది. ఈ ఎన్‌కౌంటర్‌లో గాజర్ల రవి (ఎలియాస్ ఉదయ్), వెంకట రవి లక్ష్మీ చైతన్య (ఎలియాస్ అరుణ), అంజు వంటి కీలక నేతల మృతి ఆంధ్ర–ఒడిశా సరిహద్దు ఏఓబి ప్రత్యేక జోనల్ కమిటీకి తీవ్ర ఎదురుదెబ్బగా చెప్పొచ్చు. గాజర్ల రవి, ఏఓబి జోనల్ కమిటీ కార్యదర్శిగా, మావోయిస్టు కార్యకలాపాలను సమన్వయం చేసే కీలక వ్యక్తి. అతని మృతితో నాయకత్వంలో శూన్యత ఏర్పడి, సాయుధ చర్యల సమర్థత తగ్గే అవకాశం ఉందని చెప్పొచ్చు. అరుణ, మహిళా విభాగంలో ముఖ్యమైన పాత్ర పోషించింది. ఆమె లేకపోవడం మహిళా క్యాడర్‌లను బలహీనపరచవచ్చు.

జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని వెలిశాల ఉలిక్కిపడింది. నాడు విప్లవ ఉద్యమానికి ఊతమిచ్చిన వెలిశాల.. నేడు శోకసంద్రంలో మునిగింది. ఇదే గ్రామానికి చెందిన మావోయిస్ట్ పార్టీ అగ్రనేత గాజర్ల రవి అలియాస్ ఉదయ్, ఆంధ్రప్రదేశ్ లోని అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్ కౌంటర్ లో మృతిచెందారు. గాజర్ల రవి మృతి చెందడంతో కుటుంబసభ్యులు, బంధు మిత్రులు శోకసంద్రంలో మునిగారు. నాలుగు దశాబ్దాల క్రితం పీపుల్స్ వార్ ఉద్యమంలోకి వెళ్లిన గాజర్ల రవి అంచెలంచెలుగా ఎదిగారు. దళ సభ్యుడి స్థాయి నుంచి కేంద్ర కమిటీ స్థాయికి ఎదిగారు. ఉమ్మడి రాష్ట్రంలో ప్రభుత్వంతో మావోయిస్టులు జరిపిన శాంతి చర్చల్లో ప్రతినిధిగా ఉన్నారు.

కుటుంబమంతా ఉద్యమంతోనే

పెత్తందార్ల వ్యవస్థకు వ్యతిరేకంగా తాడిత, పీడిత, బలహీన వర్గాల కోసం పోరుబాట ఎంచుకున్న వారిలో వెలిశాలలోని గాజర్ల కుటుంబం ఒకటి. కుటుంబంలోని అందరు కూడా అప్పటి పీపుల్స్ వార్ ఉద్యమం వైపు అడుగులు వేశారు. గాజర్ల కుటుంబంలోని నలుగురు సోదరుల్లో ముగ్గురు అజ్ఞాతంలోకి వెళ్లారు. పెద్దవాడైన సమ్మయ్య సింగరేణిలో పనిచేసి పదవీ విరమణ చేసి హన్మకొండలో స్థిరపడ్డారు. ఆయనపై కూడా మావోయిస్ట్ సానుభూతిపరుడిగా ముద్రవేయడంతో అనేక ఇబ్బందులను ఎదుర్కొన్నారు. మిగతా ముగ్గురు అప్పటి పీపుల్స్ వార్ ఉద్యమంలో చేరి అజ్ఞాతంలోకి వెళ్ళారు. వీరిలో గాజర్ల సారయ్య అలియాస్ ఆజాద్.. 35 ఏళ్లకు పైగా మావోయిస్ట్ పార్టీలో పనిచేసి బుధవారం జరిగిన ఎన్ కౌంటర్ లో మృతి చెందారు. మరో సోదరుడు గాజర్ల అశోక్ అలియాస్ ఐతు కూడా అజ్ఞాతంలోనే ఉండి అనారోగ్య కారణాలతో జనజీవన స్రవంతిలో కలిశారు. పోరుబాట వీడి కొంతకాలం పాటు మీడియాలో చేరారు. అనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరి పనిచేస్తున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో పరకాల నియోజకవర్గం నుంచి టికెట్ కోసం ప్రయత్నించారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారు. అజ్ఞాతంలోనే ఉన్న మరొకరే గాజర్ల రవి అలియాస్ గణేశ్ అలియాస్ ఉదయ్. నాలుగు దశాబ్దాల్లో అంచెలంచెలుగా కేంద్ర కమిటీ స్థాయికి ఎదిగారు.

ప్రభుత్వంతో శాంతి చర్చల ప్రతినిధిగా

గాజర్ల రవి అలియాస్ గణేశ్ అలియాస్ ఉదయ్ స్వస్థలం భూపాలపల్లి జిల్లా వెలిశాల. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2004 అక్టోబర్‌లో జరిపిన శాంతి చర్చల్లో మావోయిస్టు పార్టీ తరపున ప్రతినిధిగా గాజర్ల రవి అలియాస్ గణేశ్ ఉన్నారు. ఉత్తర తెలంగాణ స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శి హోదాలో శాంతి చర్చల్లో పాల్గొన్నారు. శాంతి చర్చల ఎజెండాను తయారు చేయడంలో కామ్రేడ్ గాజర్ల రవి కీలక పాత్ర పోషించారు.

ఎన్‌కౌంటర్ వివరాలు....

రంపచోడవరం ఏజెన్సీ ప్రాంతంలోని దేవిపట్నం మండలం కించకూరు–కాకవాడి గండి అటవీ ప్రాంతంలో మంగళవారం రాత్రి నుంచి బుధవారం తెల్లవారుజాము వరకు ఈ కాల్పులు జరిగాయి. గ్రేహౌండ్స్ బలగాలు చింతకూరు, కొయ్యలగూడెం, కొండమొదలు పరిసర అటవీ ప్రాంతాల్లో కూంబింగ్ నిర్వహిస్తుండగా మావోయిస్టులు ఎదురుకాల్పులు జరిపారు. ఈ ఘటనలో మూడు ఏకే–47 రైఫిల్స్, మందుగుండు సామగ్రి, సాహిత్య పుస్తకాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. మరికొంతమంది మావోయిస్టులు ఉన్నట్లు సమాచారం అందడంతో కూంబింగ్ కొనసాగుతోంది.

మృతి చెందిన మావోయిస్టు నేతల వివరాలు.....

1. గాజర్ల రవి (ఎలియాస్ ఉదయ్)

వయసు: 55–60 సంవత్సరాలు (అంచనా)

ఊరు: తెలంగాణ రాష్ట్రం, భూపాలపల్లి జిల్లా, చిట్యాల మండలం, వెలిశాల గ్రామం

పాత్ర: మావోయిస్టు సెంట్రల్ కమిటీ సభ్యుడు, ఆంధ్ర–ఒడిశా సరిహద్దు ఏఓబి ప్రత్యేక జోనల్ కమిటీ కార్యదర్శి

రివార్డ్: రూ. 25 లక్షలు

నేపథ్యం: గాజర్ల రవి మావోయిస్టు ఉద్యమంలో కీలక నేతగా గుర్తింపు పొందాడు. అతను ఆంధ్ర, ఒడిశా, ఛత్తీస్‌గఢ్ సరిహద్దు ప్రాంతాల్లో సాయుధ కార్యకలాపాలను సమన్వయం చేశాడు. గతంలో జరిగిన ఎన్‌ఐఏ దర్యాప్తుల్లో అతని పేరు కిడ్నాప్ కేసులతో ముడిపడి ఉంది.

మావోయిస్టు కార్యకలాపాలు: రవి అనేక హింసాత్మక ఘటనల్లో పాల్గొన్నాడని, భద్రతా బలగాలపై దాడులను ప్రణాళిక వేశాడని ఆరోపణలు ఉన్నాయి.

2. వెంకట రవి లక్ష్మీ చైతన్య (ఎలియాస్ అరుణ)

వయసు: 54 సంవత్సరాలు

ఊరు: ఆంధ్రప్రదేశ్, విశాఖపట్నం జిల్లా, పెందుర్తి మండలం, కరకవానిపాలెం

పాత్ర: ఏఓబి ప్రత్యేక జోనల్ కమిటీ సభ్యురాలు

రివార్డ్: రూ. 20 లక్షలు

నేపథ్యం: లక్ష్మీ చైతన్య, ఎలియాస్ అరుణ, మావోయిస్టు సెంట్రల్ కమిటీ సభ్యుడు చలపతి భార్య. ఆమె తమ్ముడు అజాత్ కొన్నేళ్ల క్రితం పాలసముద్రం ఎన్‌కౌంటర్‌లో మృతి చెందాడు. ఆమె తల్లి మావి నత కూడా గతంలో మావోయిస్టు ఉద్యమంలో ఉండి మృతి చెందింది.

ముఖ్య ఆరోపణలు

చంద్రబాబు అలిపిరి ఘటన: 2003లో తిరుపతి సమీపంలోని అలిపిరి వద్ద అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై జరిగిన బాంబు దాడిలో అరుణ కీలక పాత్ర పోషించినట్లు ఆరోపణలు ఉన్నాయి.

ఎమ్మెల్యే హత్య కేసులు: ఉమ్మడి విశాఖ జిల్లా అరకు ఎమ్మెల్యే, అప్పటి ప్రభుత్వ విప్ కిడారి సర్వేశ్వరావు, మరో మాజీ ఎమ్మెల్యే సివేరి సోమ హత్య కేసుల్లో అరుణ నిందితురాలిగా ఉన్నారు. వీరిని దుమ్రిగూడ మండలం లిపిట్టిపుట్టు వద్ద వీరిని హతమార్చారు. సంఘటన 2018 లో జరిగింది.

మావోయిస్టు కార్యకలాపాలు: అరుణ జోనల్ కమిటీలో మహిళా విభాగాన్ని నిర్వహించింది. గిరిజన ప్రాంతాల్లో మావోయిస్టు సిద్ధాంతాన్ని వ్యాప్తి చేయడంలో కీలకంగా వ్యవహరించింది.

3. అంజు: మృతి చెందిన మూడవ వ్యక్తి ఛత్తీస్‌గఢ్‌కు చెందిన అంజు. ఆమె మావోయిస్టు క్యాడర్‌లో భాగమని భద్రతా బలగాలు గుర్తించాయి.

చలపతి కనెక్షన్: అరుణ భర్త చలపతి, మావోయిస్టు సెంట్రల్ కమిటీ సభ్యుడు. గతంలో శ్రీకాకుళం సమీపంలో జరిగిన మరో ఎన్‌కౌంటర్‌లో మృతి చెందాడు. ఈ దంపతులు మావోయిస్టు ఉద్యమంలో కలిసి పనిచేశారు.

ఎన్‌కౌంటర్ ప్రభావం.....

ఈ ఎన్‌కౌంటర్ మావోయిస్టు ఉద్యమానికి తీవ్ర ఎదురుదెబ్బగా భావిస్తున్నారు. గాజర్ల రవి, అరుణ వంటి కీలక నేతల మృతితో ఏఓబి ప్రాంతంలో మావోయిస్టుల కార్యకలాపాలు బలహీనపడే అవకాశం ఉంది. భద్రతా బలగాలు మరింత గాలింపు చర్యలను చేపట్టాయి. మిగిలిన మావోయిస్టులను పట్టుకునేందుకు కృషి చేస్తున్నాయి.

గాజర్ల రవిపై 25 లక్షల రివార్డ్.....

ఎన్కౌంటర్ లో మృతిచెందిన గాజర్ల రవి అలియాస్ గణేశ్ పై 25 లక్షల రివార్డ్ ఉన్నది. నాలుగు దశాబ్దాల క్రితం మావోయిస్ట్ ఉద్యమంలో దళ సభ్యుడిగా చేరి వెనుదిరిగి చూడలేదు. పార్టీలో వివిధ హోదాల్లో పనిచేస్తూ కేంద్ర కమిటీ స్థాయికి ఎదిగారు. ఏవోబి, తెలంగాణ – ఛత్తీస్ గఢ్ అటవీ ప్రాంతాలపై గట్టి పట్టు ఉన్నది. ఎన్నో దాడుల్లో కీలకంగా ఉన్నారు.

# మానవత్వం చాటుకున్న పసుపులేటి సరస్వతమ్మ ట్రస్ట్....






ఉమ్మడి కడప జిల్లా జూన్, 17 నివాస్ న్యూస్ ప్రతినిధి రాజంపేట యానాదికాలనీలో నివసిస్తున్న డొంక రవణమ్మ (35) రవణమ్మకి పూట గడవడం కష్టంగా ఉంది రవణమ్మకి ఇద్దరు కుమారులు ఇద్దరు కుమార్తెలు కేశవ లక్ష్మీదేవి తన తండ్రి కొద్దీ నెలల క్రితం కరెంటు షాక్ తో చనిపోవడం జరిగినది అప్పటి నుండి వారికీ తోడు నీడ లేరు రవణమ్మ కూలీ పనికి వెళ్తు పిల్లన్ని పోషిస్తుంది ఆమె కష్టాన్ని చూసి పసుపులేటి సరస్వతమ్మ మెమోరియల్ ఫౌండేషన్ ట్రస్ట్ చైర్మన్ పసుపులేటి పవన్ కుమార్ సోమవారం నాడు పవన్ కుమార్ అభిమానులు యానాధికాలనీ రవణమ్మ కి ఒక నెల సరిపడా సరుకులు వితరణ చేశారు రవణమ్మ మాట్లాడుతూ పసుపులేటి బ్రహ్మయ్య అంటే రాజంపేట ప్రజలకి తెలియని వ్యక్తి లేరు రాజంపేట ఇంత అభివృద్ధి చెందింది అంటే ఒక పసుపులేటి బ్రహ్మయ్య అభివృద్ధి చేసినది తండ్రి బాటలో తనయుడు కూడా అదే బాటలో నడుస్తూ రాజంపేట ప్రజలకి ఒక ఇంటి పెద్ద కొడుకుగా అందరికీ అందుబాటులో ఉంటున్నాడు ఎవరికి ఏ కష్టం వచ్చినా పసుపులేటి బ్రహ్మయ్య ఇంటి తలుపు తట్టుతారు రవణమ్మ మాటలతో తెలియజేశారు ఈ కార్యక్రమం లో రంగప్రసాద్ పసుపులేటి నాగరాజు పసుపులేటి నాగేంద్ర పసుపులేటి వెంకటరమణ పసుపులేటి విశ్వనాథ్ చిన్న వీరయ్య శామీర్ బాషా పసుపులేటి వినోద్ ఇతర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.....

# గుగులోత్ రాజు నాయక్ కాకతీయ యూనివర్సిటీ అర్థశాస్త్రం లో డాక్టరేట్ పొందిన రాజు నాయక్ కు సన్మానించిన బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ బృందం....







హనుమకొండ జిల్లా జూన్ 20 నివాస్ న్యూస్ ప్రతినిధి:– హనుమకొండ జిల్లా కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి,ఉద్యమ నాయకులు, అనునిత్యం విద్యార్థుల సమస్యలపై ప్రశ్నించే గొంతుక, గిరిజన వర్గాల హక్కులకై అనునిత్యం పోరాటం చేస్తూ జాతిని చైతన్యం చేస్తూ స్టడీలో కష్టపడి చదువుతూ అనునిత్యం ప్రజల కోసం కష్టపడుతున్న గుగులోత్ రాజునాయక్ కి కాకతీయ యూనివర్సిటీ అర్థశాస్త్ర విభాగంలో డాక్టరేట్ పొందిన సందర్భంగా ఈ రోజు బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వి ఎన్ నాయక్ డాక్టర్ చందు నాయక్ లావుడియా రాజు నాయక్ జర్నలిస్టు రిసార్ట్ అధినేత సాంబయ్య నాయక్ నాయక్ కార్ వాష్ నరసింహ నాయక్ బిల్డర్ రవీందర్ కిషోర్ నాయక్ టీచర్ రాజు నాయక్ రాజేష్ నాయక్ మదన్ నాయక్ మురళి నాయక్ అర్పిత నాయక్ ప్రొఫెసర్ సురేష్ లాల్ లోక నాయక్ వినోద్ బానోత్ వెంకట్ నాయక్ బాదావత్ బాలాజీ నాయక్ భాస్కర్ నాయక్ అజ్మీర వెంకట్ రాజు నాయక్ మిత్రులు కళాకారుల బృందం ప్రొఫెసర్ విద్యార్థి నాయకులు ఉద్యమకారులు రాజకీయ నాయకులు మిత్రులు శ్రేయోభిలాషులు మొదలైన వారు డాక్టరేట్ పొందిన బంజారా ముద్దుబిడ్డ గుగులోత్ రాజు నాయక్ దంపతులను శాలువా బొక్కలతో సన్మానించడం జరిగింది. రాజు నాయక్ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి హాజరైన పెద్దలకు మిత్రులకు మీడియా మిత్రులకు అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుకున్న రాజు నాయక్....

# కేసీఆర్ కనుసన్నల్లోనే ఫోన్ ట్యాపింగులు జరిగాయిసిట్ విచారణ అనంతరం గోనె ప్రకాశ్ రావు

**బీఆర్ఎస్ పాలనలో ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ట్యాపింగ్ జరిగిందన్న గోనె**

**ఓటుకు నోటు కేసు ట్యాపింగ్‌తోనే బయటపడిందని వ్యాఖ్య**

**ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ దర్యాప్తు వేగవంతం**

హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 20




తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) తమ విచారణను ముమ్మరం చేసింది. 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఫోన్లు ట్యాపింగ్‌కు గురైన పలువురు నేతలను సిట్ అధికారులు వరుసగా విచారిస్తూ వారి వాంగ్మూలాలను నమోదు చేస్తున్నారు. ఈ క్రమంలోనే మాజీ ఎమ్మెల్యే గోనె ప్రకాశ్ రావు ఫోన్ కూడా ట్యాపింగ్‌కు గురైనట్లు గుర్తించిన అధికారులు, సాక్షిగా వాంగ్మూలం ఇచ్చేందుకు హాజరుకావాలని ఆయనను కోరారు. సిట్ అధికారుల అభ్యర్థన మేరకు, గోనె ప్రకాశ్ రావు ఈ ఉదయం 10:30 గంటలకు జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లారు. అక్కడ ఆయన సిట్ అధికారుల ముందు హాజరై తన వాంగ్మూలాన్ని అందించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ సంచలన ఆరోపణలు చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారమంతా అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ కనుసన్నల్లోనే జరిగిందని ఆరోపించారు. గతంలో సంచలనం సృష్టించిన ఓటుకు నోటు అంశం కూడా ఈ ఫోన్ ట్యాపింగ్ ద్వారానే వెలుగులోకి వచ్చిందని ఆయన వ్యాఖ్యానించారు. అంతేకాకుండా, సొంత పార్టీ నేతలైన ఎమ్మెల్సీ కవిత, ఎమ్మెల్యేలు పైలెట్ రోహిత్ రెడ్డి, రేగా కాంతారావు వంటి వారి ఫోన్లను కూడా అప్పటి ప్రభుత్వం ట్యాప్ చేసిందని పేర్కొన్నారు. ఎలాగైనా మూడోసారి అధికారంలోకి వచ్చి హ్యాట్రిక్ విజయం సాధించాలనే లక్ష్యంతోనే బీఆర్ఎస్ ప్రభుత్వం విచక్షణారహితంగా ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడిందని ఆయన మండిపడ్డారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో జరిగిన ఫోన్ ట్యాపింగ్ ప్రపంచంలోనే మూడో అతిపెద్దదని గోనె ప్రకాశ్ రావు తీవ్ర స్థాయిలో విమర్శించారు. ఈ ఆరోపణలతో ఫోన్ ట్యాపింగ్ కేసులో రాజకీయ ప్రకంపనలు మరింత తీవ్రమయ్యాయి. సిట్ దర్యాప్తులో మరిన్ని కీలక విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.

# ఇరాన్ అణు కేంద్రాలపై ఇజ్రాయిల్ భీకర దాడులు

నివాస్ న్యూస్ ప్రతినిధి

టెల్ అవీవ్, టెహరాన్ : ఇరాన్‌లోని అణు కేంద్రాలు, సైనిక స్థావరాలే లక్ష్యంగా ఇజ్రాయిల్ భీకర దాడులకు పాల్పడుతోంది. వరుసగా 8వ రోజైన శుక్రవారం కూడా ఇజ్రాయిల్, ఇరాన్ మధ్య దాడులు కొనసాగుతూనే వున్నాయి. ఇరాన్ అణు, మిలటరీ స్థావరాలే లక్ష్యంగా దాడులకు తెగబడాలని ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహు తాజాగా ఆదేశాలు జారీ చేశారు. ఇరాన్ ప్రభుత్వ సంస్థలు, కేంద్రాలు, మౌలిక వసతులు, ప్రభుత్వ ఆస్తులే లక్ష్యంగా దాడులను మరింత ఉధృతం చేయాల్సిందిగా ఇప్పటికే ఐడిఎఫ్‌కు, ఇజ్రాయిల్ రక్షణ మంత్రి ఇజ్రాయిల్ కట్జ్‌కు కూడా కీలక ఆదేశాలు జారీ అయ్యాయి. ఇరాన్ అణ్వాయుధ కార్యక్రమంతో సంబంధమున్న అన్ని అణు కేంద్రాలు, స్థావరాలు, శాస్త్రవేత్తలపై దాడులు కొనసాగించాల్సిందిగా ఆదేశించారు. ప్రస్తుతం అమలు చేస్తున్న లక్ష్యాలకు అదనంగా వీటిని కూడా చేపట్టాలని కోరారు. రాజధాని టెహరాన్‌లో ప్రభుత్వ కేంద్రాలపై దాడులను ఉధృతం చేయాలని మిలటరీని ఆదేశించినట్లు రక్షణ మంత్రి కట్జ్ చెప్పారు. జెనీవాలో దౌత్య ప్రయత్నాలు మరోవైపు యుద్ధాన్ని ఆపేందుకు తీసుకోవాల్సిన దౌత్య చర్యలు, నిర్ణయాలపై చర్చించేందుకు జెనీవాలో యురోపియన్ విదేశాంగ మంత్రులు ఇరాన్ విదేశాంగ మంత్రితో చర్చలు జరుపుతున్నారు.

# హైదరాబాద్‌లో రోడ్డు ప్రమాదం ట్రాఫిక్ కానిస్టేబుల్ మృతి



హైదరాబాద్, నివాస్ న్యూస్ జూన్ 20

హయత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పెద్ద అంబర్ పేట్ వద్ద బండిపై వస్తున్న కానిస్టేబుల్, టిప్పర్ ను వెనకనుండి ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందిన కానిస్టేబుల్ మృతుడు యాదగిరిగుట్ట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహించే కానిస్టేబుల్ మాన్ సింగ్‌గా గుర్తించిన పోలీసులు

# ఖర్గేతో భేటీకానున్న సీఎం రేవంత్



ఢిల్లీ హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 20

ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గేతో సీఎం రేవంత్ ఇవాళ ఢిల్లీలో భేటీ కానున్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న రాజకీయ పరిస్థితులు, స్థానిక సంస్థల ఎన్నికలు, పార్టీ బలోపేతం తదితర అంశాలపై చర్చించనున్నట్లు సమాచారం. ఖర్గేతో సమావేశం అనంతరం రాహుల్ గాంధీ, కె సి వేణుగోపాల్, ఇతర నేతలను కలిసే అవకాశం ఉందని పార్టీ వర్గాలు తెలిపాయి. రెండు రోజుల పర్యటన ముగించుకుని నేడు సాయంత్రం సీఎం హైదరాబాద్ కు తిరిగివస్తారని సమాచారం.

# చెట్టుకు కట్టేసి కొడితే డబ్బు తిరిగొస్తుందా

ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూన్ 20

భర్త అప్పుచేసి పారిపోతే.. నానా కష్టాలు పడి పిల్లల్ని పోషించుకుంటున్న భార్యను చెట్టుకు కట్టి తన పిల్లవాడి ముందే అమానుషంగా కొడుతున్న వీడియో సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టడం ఈ మధ్యే మనమంతా చూశాం.

అయితే భర్త అప్పుచేసి పారిపోతే ఆ భార్యదా నేరం?

భర్త తనను పెళ్లి చేసుకుని ఎంజాయ్ చేసి పిల్లల్ని కని ఆ పిల్లల్ని, భార్యను గాలికి వదిలేసి పారిపోయాడు.. ఆమె తల తాకట్టు పెట్టి, ఎముకలు గుల్ల చేసుకొని ఆత్మా భిమానం చంపుకొని పుట్టింటికి చేరి పిల్లల్ని పోషించుకుంటుంది. పిల్లవాడి టీసీ అవసరమై ఊరుకి వచ్చింది. ఆమెను చెట్టుకు కట్టి కొడితే డబ్బు అందుతుందా? ఇచ్చిన వ్యక్తికి అడగాలి.. లేదా పోలీసు కంప్లైంట్ ఇవ్వాలి.. కానీ అలా చేయకుండా చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకొని స్త్రీ అని కూడా చూడకుండా చెట్టుకు కట్టి కొట్టడం ఎంత అమా నుషం? ఆమె డబ్బు ఏదోలా చేసి ఇస్తాను అన్నా ఆమె మాట వినకుండా కొడుతూనే ఉన్నారు.. ఆమె భర్తపై ఉన్న తమ ఆక్రోశాన్ని ఆమెపై తీర్చుకున్నారు

చిన్న పిల్లవాడి ముందే

చెట్టుకు కట్టేసి కొట్టిన వారు ఎక్కువ వడ్డీ ఆశించి డబ్బు అప్పుగా ఇచ్చినవారు. తీసుకున్న వ్యక్తి తీర్చలేక ఊరు విడిచి పారిపోయాడు.. వాళ్ల డబ్బు తీసుకొని కుటుంబం అంతా ఊరు విడిచి పారిపోయారన్న కోపంతో దుర్మార్గం గా చిన్న పిల్లవాడి ముందు కొడుతుంటే ఆ చిన్న పిల్లవాడు హృదయవిదారకంగా రోదిస్తున్నాడు.. ఆ వీడియో చూసిన ఎవరికైనా గుండె తరుక్కుపోతోంది. డబ్బులు ఇచ్చినప్పుడు ఆమెను అడిగి ఇవ్వాలి.. లేదా కనీసం కుటుంబానికి డబ్బు ఇస్తున్నట్టు తెలియజేయాలి. అలా చేయకుండా ఒక స్త్రీని చెట్టుకు కట్టేసి కొట్టడం అమానుషం.

స్త్రీ జీవితం.. ఎటు చూసిన చీకటే!

సమాజంలో స్త్రీలకు ఎలాంటి సెక్యూరిటీ లేదు.. పెళ్లి చేసుకుని ఎప్పుడైనా ఆ భార్యని విడిచిపెట్టి వెళ్లిపోవచ్చు, ఎవరూ అడిగే వారు ఉండరు.. ఎంత అప్పు అయినా చేయవచ్చు. ఆ అప్పు ఆమె తల మీద మోపేయవచ్చు, ఎంతమంది పిల్లల బాధ్యత అయినా ఆమెపైనే వేసేయవచ్చు. ఇంకా జీవితమంతా ఆమె ఆ పిల్లల బాధ్యత తన మీద వేసుకొని ఆ పిల్లల్ని తీర్చిదిద్దటానికి తన శరీరాన్ని కొవ్వొత్తిలా కరిగించి శల్యమవ్వాల్సిందే. తను తన ఆశలు, ఆలోచనలు అన్నీ ఆ పిల్లల చుట్టూనే పెట్టుకోవాలి. అటు తల్లిదండ్రులూ, ఇటు అత్తమామలూ అందరూ చేతులు దులుపుకునే వాళ్లే. ఎవరూ మేమున్నామని ధైర్యం చెప్పే వాళ్లూ ఆమెకు ఉండరు. అర్థం చేసుకునే వాళ్లూ ఉండరు.. ఒకవేళ ఒకటి అరా కుటుంబాలు చేరదీసినా ఇంటికి వచ్చిన మరదళ్లు, వదినలూ రాచి రంపాన పెట్టే వాళ్లూ, చీదరించుకునే వాళ్లూ లేక పోలేదు. ఎటు చూసినా చీకటిమయమే. కనుచూపు మేర ఆసరా కనిపించని బతుకు అలాంటి స్త్రీలది.



ఒంటరి స్త్రీ బతుకు దారుణం

ఇదంతా కుటుంబ సమస్య అయితే బయటి ప్రపంచంలో ఒంటరి స్త్రీ అనగానే ఇంకో రకం అరాచకం మొదలవుతుంది. అందరికీ సొంతంలా చుట్టూ ఈగల్లా సానుభూతి పేరుతో సొంగలు కార్చే వాళ్లు కోకొల్లలు.. రాబందుల మధ్య తనని తాను కాపాడుకుంటూ పిల్లల మంచీ చెడూ చూసుకోవాలి.. కాస్త చదువుకొని ఉంటే కనీసం ఆఫీస్‌లో చిన్నపాటి ఉద్యోగం చేయవచ్చు, నలుగురు పిల్లలకు ట్యూషన్లు చెప్పుకోవచ్చు. కానీ పూర్తిగా చదువు లేకపోతే ఇల్లిల్లూ తిరిగి అంట్లు తోముకోవాలి, పాచి పనులు చేయాలి. లేదా మట్టి పని చేయాలి. చీదరింపుల మధ్య జీవితం గడపాలి.. ఎంత బాధాకరమైన జీవితం గడపాల్సి ఉంటుందో వాళ్లని అడిగి చూడండి. ఏ పనీ ఎక్కువా, తక్కువా కాదు. కానీ, మరో దిక్కు లేని పరిస్థితిలోకి ఈ వ్యవస్థ మహిళల జీవితాలను మార్చేయడం అన్యాయం.

ఇది సామాజిక సమస్య!

ఇవన్నీ ధైర్యంగా ఎదుర్కోగలిగే వాళ్లు సరే.. మరి మనసు విరక్తి చెంది ఈ జీవితం ఎందుకు అనుకొని అధైర్య పడే స్త్రీలు పిల్లలతో సహా ఆత్మహత్య చేసుకున్న వాళ్ల వార్తలు ఎన్ని పత్రికల్లో చదవం మనం? సహాయం చేయకపోయినా పర్వాలేదు.. కానీ ఇలా చెట్టుకు కట్టేసి కొట్టడం, అవమానించడం ఎంత దారుణం? మనుషుల్ని మన ప్రవర్తన ద్వారా చంపడం చాలా సులువు.. కానీ మనిషిని బతికించుకోవడం చాలా కష్టం. అందులో స్త్రీ అయితే, అదీ అమ్మయితే ఆసరాగా ధైర్యం చెప్పడం ఎంతైనా అవసరం. ఇది ఇంటి సమస్య, అప్పుల సమస్య మాత్రం కాదు.. ఇది సామాజిక సమస్య. హక్కుల సమస్య. అందుకే తక్షణమే నిందితులు అరెస్ట్ కావాలి. అప్పుడే అంబేడ్కర్ ఆశించిన ప్రజాస్వామ్య విలువలకు న్యాయం దొరుకుతుంది.

# క్రమ శిక్షణ లేకుండా పార్టీ కి మంత్రి గారికి చెడ్డపేరు తీసుకోచ్చేలా చేసే వారిపై వేటు తప్పదు

## మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి

మంగపేట మండలం నివాస్ న్యూస్ ప్రతినిధి జూన్ 20 ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోకన్న ఆదేశాల మేరకు మంగపేట మండలం లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాల్లో కొందరు నాయకులపై అవినీతి ఆరోపణలు రావడం తో పూర్తిగా ఎంక్వెరి చేయించి కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు పైడకుల అశోకన్న ఆదేశానుసరం రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ సీతక్క కి పార్టీ కి చెడ్డపేరు తీసుకొస్తే ఎలాంటి వారు అయినా ఎంత పెద్ద నాయకుడు అయినా కచ్చితంగా చర్యలు తీసుకుంటాం అని హెచ్చరించిన పద్ధతి మార్చుకోలేదు కనుక బిక్ష%శీ%పేట గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాటూరి నాగయ్య అదే ఊరు లో ఇందిరమ్మ ఇండ్లు ఇపిస్తాం అని డబ్బులు వసూల్ చేశారు అని ఆధారాలు ఉ ఒడటం తో అధిష్టానం నిర్ణయం మేరకు నాగయ్య ను కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేయడం జరిగింది అదే విధంగా ఎవరైనా అవినీతి కార్యక్రమాలు చేసిన ప్రజల దగ్గర డబ్బులు అన్యాయం గా తీసుకున్న వారిపై కూడా కఠిన నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది అని తెలిపిన మండల కాంగ్రెస్



పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి గారు అన్నారు..

# నేడు మెగా వైద్య శిబిరం

మంగళగిరి నివాస్ న్యూస్ జూన్ 20

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి భువనేశ్వరి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఈరోజు ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు నగరంలోని పాత బస్టాండ్ సెంటర్ సమీపంలోని వైష్ణవి కళ్యాణ మండపంలో మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నారు. లక్ష్మీ ఆరుష్ హెల్త్ కేర్ ప్రైవేట్ లిమిటెడ్, మెడ్ స్టార్ హాస్పిటల్స్ వైద్యుల సహకారంతో జరిగే ఈ వైద్య శిబిరంలో కార్డియాలజీ, పల్మనాలజీ, పిడియాట్రిక్స్, కార్డియో థొరాసిక్ సర్జరీ, ఆప్తమాలజీ, ఆర్థోపెడిక్స్,న్యూరాలజీ, జనరల్ వైద్య సేవలు అందించడం జరుగుతుంది. రోగులకు అవసరమైన టూడీ ఎకో, ఈసీజీ,షుగర్,బీపీ,న్యూరో పరీక్షలు, కంటి పరీక్షలతో పాటు ఇతర వైద్య పరీక్షలు ఉచితంగా చేయనున్నారు. గుండె పరీక్షలు చేసి అవసరమైన వారికి యాంజియో గ్రామ్,స్టెంట్ లతో పాటు క్లిష్టమైన గుండె సంబంధిత శస్త్ర చికిత్సలు ఎన్.టీ.ఆర్. వైద్య సేవ, సీఎంఆర్ఎఫ్ ద్వారా ఉచితంగా చేయనున్నారు. ముందస్తు నమోదు కొరకు సెల్: 87122 72928, 77023 33121లలో సంప్రదించగలరు.




# స్థానిక సంస్థల్లో బీసీలదే అధికారం

హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 20

రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల సందడి మొదలైంది. మంత్రుల ప్రకటనలు, ప్రభుత్వ కార్యక్రమాలు, ప్రసార మాధ్యమాలలో జరుగుతున్న చర్చలు ఈ సందడిని ఉధృతం చేస్తున్నాయి. తెలంగాణలో డిసెంబర్ 2023న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన రోజు నుంచి నేటివరకు కులగణనపై జరిగిన ప్రభుత్వ, పౌరసంఘాల చర్యల ఫలితంగా బీసీలలో బలమైన రాజకీయ చైతన్యం రగులుకుంది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అనే నినాదం గ్రామ గ్రామాన ప్రజల మనసుల్లో నాటుకుపోయింది. దీనికి అనుకూలంగా 42శాతం రిజర్వేషన్లు రాబోతున్నాయని బీసీలు ఆశపడుతున్నారు. అవి లేకుండా రాజ్యాంగ అధికారాన్ని సాధించలేమేమో అనే భయాందోళనలను కూడా వెలిబుచ్చుతున్నారు. జనాభా ఆధారిత భాగస్వామ్య అధికారం కోసం 19వ శతాబ్దంలో ఫూలే ఉద్యమించడం, దానికి అంబేద్కర్ రాజ్యాంగ రూపాన్ని ఇవ్వడం జాతి నిర్మాణానికి పునాదిరాయిగా నిలిచింది. దేశ ఐక్యతను కాపాడింది. 13 డిసెంబర్ 1946 నాడు నెహ్రూ రాజ్యాంగసభలో మాట్లాడుతూ మైనారిటీ, ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు తగిన రక్షణలు కల్పిస్తామని 'ఆబ్జెక్టివ్ రిజల్యూషన్' ద్వారా భారతదేశం ముందు ప్రమాణం చేశారు. ఆ తీర్మానాన్ని రాజ్యాంగ సభ ఆమోదిస్తూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అధ్యక్షతన రాజ్యాంగంలో పొందుపరిచారు. అందువల్లనే కుల అణచివేత, వివక్షలు లేని సామాజిక ఆధారిత జాతి నిర్మాణం జరగాలని రాజ్యాంగం నిర్దేశిస్తోంది. వెనుకబడిన తరగతుల రాజ్యాంగ రక్షణలు రాజ్యాంగ పీఠిక, ఫండమెంటల్ రైట్స్, ఆదేశిక సూత్రాలలో పొందుపరచడమైంది. రాజ్యాంగ లక్ష్యాలను నెరవేర్చాల్సిన బాధ్యత రాజ్య వ్యవస్థకు నిర్దేశించడమైంది. ప్రభుత్వాలు, పాలకవర్గాలు, న్యాయవ్యవస్థలు రాజ్యాంగ లక్ష్యాలను నెరవేర్చడంలో సఫలీకృతం కాలేకపోవడం నేటి వాస్తవం.

మేం ఎంతో.. మాకు అంత

గత ఏడు దశాబ్దాలుగా బీసీల ఆధారిత రాజ్యాంగ అధికారాన్ని అందించడంలో పార్టీలు, ప్రభుత్వాలు కొంతమేరకు ప్రయత్నం చేసినా సంపూర్ణ సాధన లోపించింది. అందుకే ఈరోజు దేశంలో 'మేం ఎంతో మాకు అంత' అనే నినాదం బలంగా ముందుకు వస్తోంది. రాజ్యాంగాన్ని వ్యతిరేకించే బీజేపీ కూడా జాతీయ కులగణనను అంగీకరించడం సామాజిక న్యాయ శక్తుల గెలుపుగా భావించాలి. కులగణనను బిహార్, కర్నాటక, తెలంగాణ రాష్ట్రాలు జరపడం సామాజిక న్యాయ జాతి నిర్మాణంలో ముందడుగులాగ పరిగణించాలి. కులగణన సామాజిక న్యాయసాధనలో మొదటి మెట్టు. సామాజిక న్యాయంతో కూడిన రాజకీయ అధికారం, జనాభా ఆధారిత రాజకీయ భాగస్వామ్యం కల్పించడం అనేది ప్రభుత్వ బాధ్యత. దాంట్లో భాగంగా బిహార్, తెలంగాణ రాష్ట్రాలు రాజకీయ, విద్య, ఉద్యోగ రిజర్వేషన్ల పెంపుకోసం చేసిన ప్రయత్నాలను గమనించాలి. కానీ, బీజేపీ/ఎన్డీయే నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం మాకేం పట్టనట్లుగా వ్యవహరిస్తోంది.

బీసీలకు బీజేపీ వ్యతిరేకం

ముఖ్యంగా తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టు తీర్పులకు అనుగుణంగా డెడికేటెడ్ కమిషన్, ప్లానింగ్ డిపార్ట్మెంట్లతో కులగణనపై అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం ద్వారా చట్టం చేసి కేంద్రానికి పంపించడం జరిగింది. కానీ, ఈరోజు వరకు బీజేపీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర చట్టాన్ని 9వ షెడ్యూల్లో పెట్టుటకు ఎలాంటి సుముఖతను చూపించడం లేదు. బీసీల వ్యతిరేక బీజేపీ ఆధిపత్య నిరంకుశత్వాన్ని ప్రజాక్షేత్రంలో రాష్ట్ర కాంగ్రెస్ ఎండగట్టాల్సి ఉంది. కాంగ్రెస్, పార్టీలు, ప్రజా సంఘాలను




సమీకరిస్తూ బీజేపీ బాధ్యతా రాహిత్య, ప్రజాస్వామిక వ్యతిరేక స్పృహను పెద్ద ఎత్తున ఎండగట్టాలి. అవసరమైతే బీజేపీ రాజకీయ నాయకత్వాన్ని, బీసీ నాయకత్వాన్ని నిలదీయాల్సిన అవసరం ఉన్నది. పంచాయతీలలో బీసీలకు 42% రిజర్వేషన్లు ఇస్తానని అసెంబ్లీ ఎన్నికల ముందు తెలంగాణ కాంగ్రెస్ ప్రామిస్ చేసింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల నినాదంతో అధికారానికి వచ్చిన ప్రభుత్వం సామాజిక న్యాయ సాధనలో పలు చర్యలు తీసుకున్నప్పటికి ప్రయత్నంలో సంపూర్ణత లోపించినట్లు కనిపిస్తుంది. బీఆర్ఎస్, బీజేపీలకు భిన్నంగా ఉండాల్సిన బాధ్యత కాంగ్రెస్ మీద ఉ న్నది.

కేంద్రంపై ఒత్తిడి తేవాలి

మంత్రులు, నాయకులు చేస్తున్న ప్రకటనలను చూస్తే 42 శాతం బీసీ రిజర్వేషన్లను సాధించకుండా పంచాయతీ ఎన్నికలకు పోతున్నట్లు కనిపిస్తోంది. ఇది ముమ్మాటికి న్యాయబద్ధమైనది కాదు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం బీసీలకు 34% రిజర్వేషన్ల నుండి 22% ఇస్తామని 18% ఇచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వం 42% బీసీ రిజర్వేషన్లు చేయకుండానే ఎన్నికలకు సిద్ధమవుతున్నట్లు కనిపిస్తోంది. పంచాయతీలో బీసీలకు 42% రిజర్వేషన్లు పెంచుతూ చేసిన చట్టం బీజేపీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఆగింది. కేంద్ర ప్రభుత్వంపై తెలంగాణ ప్రభుత్వం అనుకున్న మేరకు ఒత్తిడి తీసుకురాలేదు. బీజేపీ కేంద్రంలో అడ్డుకుంటుందన్న ప్రచారం కూడా చేయలేదు. రాష్ట్ర ప్రభుత్వంలో క్రియాశీలత లోపించడం సరైనది కాదు.

మేల్కొన్న బీసీల సమాజం

బీసీల పట్ల వివక్ష, అణిచివేతలతో గత ఏడు దశాబ్దాలుగా అన్ని రాజకీయ పార్టీలు బీసీలను అవమానిస్తూ వస్తున్నాయి. ఇలాంటి రాజకీయాలు ఇకపై చెల్లవని గమనించాలి. బీసీ సమాజం మేల్కొన్నది. అవమానకరమైన రాజకీయాలు ఎవరు చేసినా బీసీ సమాజం ప్రతిఘటిస్తుంది.బీసీ రిజర్వేషన్లను 42% కు ఖరారు చేసిన తరువాతే పంచాయతీరాజ్ ఎన్నికలు పెట్టాలి. జాతీయ కాంగ్రెస్ జనాభా ఆధారిత రాజకీయ భాగస్వామ్యం అనే నినాదాన్ని బలంగా ముందుకు తీసుకొస్తోంది. రాజ్యాంగం అందించిన సామాజిక న్యాయం, భాగ స్వామ్యంతో కూడిన అధికారాన్నీ ఇండియా అలయన్స్ కోర్ ఎజెండాగా తీసుకువస్తోంది. సామాజిక భాగస్వామ్యంతో కూడిన రాజ్యాధికారమే అసలైన ఎజెండాగా రూపొందాలని ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనారిటీలు ఆశిస్తున్నారు. ప్రొఫెసర్ సింహాద్రి సోమనబోయిన,అధ్యక్షుడు, సమాజ్ వాదీ పార్టీ, తెలంగాణ.

# ఆదివాసీల ఆత్మ బంధువు పుస్తకం లోనీ సీతక్క మాట:-ఇది మరో జన్మ



హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 20

నా చిన్నతనంలో నేనెప్పుడూ నక్సలైట్ అవుతానని అనుకోలేదు, నక్సలైట్గా ఉన్నప్పుడు లాయర్ అవుతానని, లాయర్గా ఉన్నప్పుడు రాజకీయాల్లోకి వచ్చి ఎమ్మెల్యే అవుతానని ఆ తర్వాత ఉన్నత విద్యను అభ్యసించి పి.హెచ్. చేసి డాక్టర్గా, అనంతరం తెలంగాణ మంత్రిగా అవకాశం వస్తుందని అనుకోలేదు ప్రజలకు సేవ చెయ్యడం మరియు జ్ఞానాన్ని పొందడం నా అలవాటు. నా చివరి శ్వాసవరకు నేను దీన్ని ఎప్పటికీ ఆపను.ఎన్నిసార్లు చంపినా మళ్ళీమళ్ళీ, పుట్టాలి ఎన్నిసార్లు కిందపడ్డా మళ్ళీమళ్ళీ లేవాలి" అని నమ్మే నాకు "ములుగు నియోజకవర్గమే నా ఇల్లు అందులోని ప్రజలే నా కుటుంబ సభ్యులు అసలు నేను తిరిగి బ్రతికి ప్రజా జీవితంలోకి వస్తానని అనుకోలేదు. ఇది నాకు మరో జన్మ. 'బోనస్ లైఫ్ నేను ఇందిరాగాంధీ, పూలన్దేవి, చాగంటి నిర్మల జీవితచరిత్రలను చదివాను. ఎన్ని కష్టాలు వచ్చినా వారు సమాజాన్ని ఎదుర్కొన్న తీరు నన్ను కదిలించింది. అలాంటి పుస్తకాలు చదవటం మరియు వారి జీవితాలపై సినిమాలు చూడడం స్త్రీ కి ఎటువంటి శక్తి ఉందో అర్థం చేసుకోవచ్చు

# అదనపు తరగతి గదుల సముదాయనికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



నివాస్ న్యూస్ పినపాక

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం గొందిగూడెం ఆశ్రమ పాఠశాలలో అదనపు తరగతి గదుల సముదాయము నిర్మాణం కొరకు ఆర్టికల్ 275 గ్రాంట్ ద్వారా మంజూరు అయి ఉన్నది. ఈ మేరకు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరై తరగతి అదనపు తరగతి గదుల నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం ప్రకృతి పర్యావరణ పరిరక్షణ భాగంగా పాఠశాలలో మొక్కలు నాటారు.అన్ని పాఠశాలలో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వివిధ శాఖల అధికారులు, గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టి మధుకర్, ఏ ఈ ప్రసాద్ పాఠశాల హెచ్ ఎం చందు, మండల ప్రజా ప్రతినిధులు బోధన భోదేనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# 'ప్రవేశ పరీక్షల'పై పరిశీలనకు తొమ్మిది మందితో ప్యానెల్

న్యూఢిల్లీ : నివాస్ న్యూస్ ప్రతినిధి వివిధ ఉన్నత విద్యా కోర్సుల్లో ప్రవేశాలకు కోసం నిర్వహించే ఎంట్రన్స్ ఎగ్జామ్‌లపై పరిశీలనకు కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ తొమ్మిది మంది సభ్యులతో ఒక ప్యానెల్‌ను ఏర్పాటు చేసింది. కేంద్ర ఉన్నత విద్యా శాఖ కార్యదర్శి వినీత్ జోషి నేతృత్వంలో ఏర్పాటైన ఈ ప్యానెల్ ప్రవేశ పరీక్షల న్యాయబద్ధతతో పాటు, విద్యార్థులపై ప్రవేశ పరీక్షల ప్రభావాన్ని, ప్రవేశ పరీక్షల కోసం విద్యార్థులు కోచింగ్ సెంటర్లపై ఆధారపడటాన్ని పరిశీలిస్తుంది. 'విద్యార్థులు కోచింగ్ సెంటర్లపై ఆధారపడటానికి దోహదపడే ప్రస్తుత విద్యా వ్యవస్థలోని అంతరాలను ఈ ప్యానెల్ పరిశీలన చేస్తుంది' అని విద్యా మంత్రిత్వ శాఖ సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. అధికారిక పాఠశాల విద్యను పణంగా పెట్టి మరీ, విద్యార్థులు పూర్తి సమయాన్ని కోచింగ్ సెంటర్లకు కేటాయించడంపై ప్యానెల్ ప్రధానంగా అధ్యయనం చేస్తుందని అధికారి చెప్పారు. డమ్మీ స్కూల్స్ (కోచింగ్ సెంటర్లు) ఆవిర్భావం వెనుక కారణాలను కూడా ప్యానెల్ పరిశీలన చేస్తుందని తెలిపారు. వివిధ కెరీర్ మార్గాల గురించి విద్యార్థులు, తల్లిదండ్రులకు ఉన్న అవగాహన స్థాయిలను అంచనా వేయడం,

# తమిళనాడులో సిపిఎం కార్యకర్తలపై 'సంఘ్' గూండాల దాడి

చెన్నై : నివాస్ న్యూస్ ప్రతినిధి తమిళనాడులో శాంతియుతంగా నిరసన తెలుపుతున్న సిపిఎం కార్యకర్తలపై సంఘ్ పరివార్‌కు చెందిన గూండాలు దాడి చేశారు. దిండిగల్ జిల్లా బర్డోర్న్ ప్రాంతంలో ఈ దారుణం జరిగింది. పరివార్ గూండాల దాడిలో సిపిఎం దిండిగల్ తాలూకా కార్యదర్శి శరత్‌కుమార్ తీవ్రంగా గాయపడ్డారు. ప్రస్తుతం ఆయన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

# బాంబుల వర్షంఇరాన్ పై విరుచుకుపడుతున్న ఇజ్రాయెల్

**ఖమేనీ సన్నిహిత సలహాదారు మృతి**
**టెహ్రాన్ లో భయానక పరిస్థితులు..నగరాన్ని వీడుతున్న జనం**
**జీ7 నుంచి అర్ధంతరంగా వచ్చేసిన ట్రంప్...కాల్పుల విరమణ**
**కంటే మెరుగైన పరిష్కారం కోసం చూస్తున్నాం.. ఖమేనీ ఎక్కడున్నారో తెలుసని వ్యాఖ్యలు**
**ఇరాన్ బేషరతుగా లొంగిపోవాలన్న అమెరికా అధ్యక్షుడు**
**మొస్సాద్ కేంద్ర కార్యాలయంపై ఇరాన్ దాడి**
**ఉద్రిక్తతల తగ్గింపునకు ఐరోపా, అరబ్ దేశాల పిలుపు**
**సరిహద్దులు దాటి ఆర్మేనియా చేరుకున్న భారత విద్యార్థుల**

హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 20

టెహ్రాన్, టెల్ అవీవ్, దుబాయ్, వాషింగ్టన్: ఇరాన్–ఇజ్రాయెల్ మధ్య యుద్ధం తీవ్రతరమైంది. ఇరు దేశాల దాడులు, ప్రతి దాడులతో పశ్చిమాసియా రణరంగంగా మారింది. యుద్ధ విమానాలతో ఇరాన్పై ఇజ్రాయెల్ విరుచుకుపడుతోంది. అటు ఇజ్రాయెల్పై ఇరాన్ క్షిపణుల వర్షం కురిపిస్తోంది. ఐదో రోజైన మంగళవారం పరస్పరం జరుపుకొన్న దాడుల్లో రెండు వైపులా భారీ నష్టం సంభవించింది. ఇజ్రాయెల్ దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ సన్నిహిత సలహాదారు మరణించారు. ఇజ్రాయెల్ లోని మొస్సాద్ కేంద్ర కార్యాలయంపై దాడిచేసిన ఇరాన్.. డ్రోన్ల తయారీ యూనిట్ను ధ్వంసం చేసింది. ఇజ్రాయెల్ దాడులతో టెహ్రాన్లో భయానక పరిస్థితులు నెలకొన్నాయి. పలువురు నగరాన్ని వీడుతున్నారు. ఇక జీ7 సదస్సులో పాల్గొనేందుకు కెనడా వెళ్లిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అర్ధంతరంగా వాషింగ్టన్ వచ్చేశారు. కాల్పుల విరమణ కంటే మెరుగైన పరిష్కారం కోసం చూస్తున్నామని ఆయన వ్యాఖ్యానించారు. దీనిని బట్టి ఏదో జరగబోతోందని అర్థమవుతోందని పరిశీలకులు అంటున్నారు. మరోవైపు ఉద్రిక్తతల తగ్గింపునకు ఐరోపా, అరబ్ దేశాలు పిలుపునిచ్చాయి. ఇరాన్లో చిక్కుకున్న కొంత మంది భారత విద్యార్థులు మంగళవారం సరిహద్దులు దాటి ఆర్మేనియాలోకి వచ్చారు. ఇరాన్ రాజధాని టెహ్రాన్పై ఇజ్రాయెల్ చేసిన దాడుల్లో అత్యంత సీనియర్ సైనికాధికారి, ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ సన్నిహిత సలహాదారు అయిన అలీ షాద్మానీ మృతి చెందినట్లు ఇజ్రాయెల్ దళాలు వెల్లడించాయి. గతంలో ఇజ్రాయెల్ చేసిన దాడుల్లో సీనియర్ సైనికాధికారి అలీ రషీద్ మృతి చెందడంతో..

అలీ షాద్మానీని ఇటీవల సాయుధ దళాలకు నూతన నాయకుడిగా ఖమేనీ నియమించారు.

టెహ్రాన్ డౌన్టౌన్కు సమీపంలోని 3,30,000 మంది ఖాళీ చేయాలని ఇజ్రాయెల్ హెచ్చరికలు జారీ చేసింది. కోటి మంది జనాభా ఉండే ఈ నగరం నుంచి పలువురు ఇతర ప్రాంతాలకు తరలివెళ్తున్నారు. ఇప్పటిదాకా ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో 224 మంది మరణించారు. 1,277 మంది గాయపడ్డారు.

టెహ్రాన్ గగన తలంపై పూర్తి నియంత్రణ సాధించామని ఇజ్రాయెల్ సైన్యం ప్రకటించింది. ఎప్పుడంటే అప్పుడు తమ యుద్ధ విమానాలు ఇరాన్ రాజధానిపై దాడులు చేయగలవని పేర్కొంది. 120 క్షిపణి ప్రయోగ కేంద్రాలను ధ్వంసం చేశామని తెలిపింది. టెహ్రాన్ విమానాశ్రయమే లక్ష్యంగా ఇజ్రాయెల్ దాడులు చేసింది. అక్కడున్న రెండు ఎఫ్–14 యుద్ధ విమానాలు ధ్వంసమయ్యాయి. దీనికి సంబంధించిన వీడియోలను ఇజ్రాయెల్ విడుదల చేసింది. దాడుల్లో ఇరాన్ ప్రత్యేక ఎలైట్ దళం కుడ్స్ ఫోర్స్కు చెందిన 10 కమాండ్ సెంటర్లు నాశనమైనట్లు ఇజ్రాయెల్ సైన్యం తెలిపింది.

ఇరాన్ బ్యాంకులపై ఇజ్రాయెల్ సైబర్ దాడులకు పాల్పడుతోంది. ఇజ్రాయెల్ దాడుల నేపథ్యంలో సెల్ఫోన్లు, స్మార్ట్ వాచ్లు, ల్యాప్టాప్లపై ఇరాన్ పాక్షిక బ్యాన్ విధించింది.

మొస్సాద్ కు దెబ్బ

ఇజ్రాయెల్ పై ఇరాన్ ప్రతి దాడులు చేస్తోంది. మంగళవారం దాదాపు 20 బాలిస్టిక్ క్షిపణులను టెల్ అవీవ్పై ప్రయోగించడంతో భారీ నష్టం సంభవించినట్లు సమాచారం. పలు భవనాలు, వాహనాలపై క్షిపణులు పడడంతో మంటలు ఎగసిపడుతున్నట్లు తెలిసింది. మొస్సాద్ ప్రధాన కార్యాలయంపైనా ఇరాన్ దాడులు చేసినట్లు తెలుస్తోంది. టెహ్రాన్లో మొస్సాద్ ఏర్పాటు చేసుకున్న డ్రోన్ ఫ్యాక్టరీని ధ్వంసం చేసింది. గ్లిలాట్లోని ఇజ్రాయెల్ సైనిక నిఘా కాంప్లెక్స్పైనా క్షిపణి ప్రయోగించినట్లు ఇరాన్ తెలిపింది. ఇప్పటిదాకా 370 క్షిపణులను ఇరాన్ ప్రయోగించింది. ఇజ్రాయెల్ లో 24 మంది మరణించగా.. 500 మందికిపైగా గాయపడ్డారు. సోమవారం ఇరాన్ జరిపిన దాడుల్లో ఇజ్రాయెల్ లోని హైఫాలోని చమురు శుద్ధి కేంద్రం ధ్వంసమైంది.

అంతకు మించి

ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య యుద్ధం మరింత తీవ్రమవుతున్న వేళ అధ్యక్షుడు ట్రంప్ తన కెనడా పర్యటనను అర్ధంతరంగా ముగించుకుని అమెరికా చేరుకున్నారు. జీ7 శిఖరాగ్ర సదస్సులో భాగంగా మంగళవారం ఆయన కెనడాలోనే పర్యటించాల్సి ఉంది. ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ హతమైతేనే యుద్ధం ఆగుతుందని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు వ్యాఖ్యానించిన నేపథ్యంలో ట్రంప్ హడావుడిగా అమెరికా వెళ్లడం ప్రాధాన్యంతో సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ట్రంప్ హడావుడిగా సిచువేషన్ రూమ్ను సిద్ధం చేయించి.. వాషింగ్టన్కు వచ్చారు. రాగానే రక్షణ మంత్రి హెగ్సెత్తో భేటీ అయ్యారు. దీంతో ఇరాన్ అణు కేంద్రాలను ధ్వంసం చేయడంలో ఇజ్రాయెల్ తో అమెరికా చేతులు కలపనుందనే ప్రచారం జోరందుకుంది. ఇందుకోసం భారీ బంకర్ బస్టర్ బాంబును వాడాల్సిందే. ఇది సుమారు 13,600 కిలోల బరువుంటుంది. దీనిని కేవలం అమెరికాకు తురుపు ముక్క అయిన బి–2 స్పిరిట్ బాంబర్లు మాత్రమే ప్రయోగించగలవు. కొన్ని నెలల క్రితమే ఈ రకానికి చెందిన దాదాపు 5 యుద్ధ విమానాల పశ్చిమాసియా సమీపంలోని డీగో గార్సియా బేస్కు అమెరికా చేర్చింది. రీఫ్యూయలింగ్ ట్యాంకర్లు, ఇతర యుద్ధ విమానాలు, ఆయుధాలనూ పశ్చిమాసియాకు తరలిస్తోంది. బ్రిటన్ తన ఫైటర్ జెట్లను మోహరిస్తుండటం ఉద్రిక్తతను పెంచుతోంది. ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, ప్రత్యేక ప్రతినిధి విట్కాఫ్ను ఇరాన్తో చర్చల కోసం పంపుతానని ట్రంప్ తెలిపారు.

ఇజ్రాయెల్కే తమ మద్దతు ఉంటుందని జీ7 దేశాల కూటమి ప్రకటించింది. ఇరాన్ ఉగ్రవాద శక్తులను పెంచి పోషిస్తూ పశ్చిమాసియాలో అస్థిరతకు కారణమవుతోందని ఆరోపించింది.

హర్మూజ్ జల సంధిలోని ఇరాన్, ఒమన్ తీరాల సమీపంలో మూడు నౌకలు



తగలబడుతున్నట్లు సమాచారం.

అర్మేనియా చేరుకున్న భారతీయ విద్యార్థులు

ఇరాన్ చిక్కుకుపోయిన 110 మంది భారతీయ విద్యార్థులు అర్మేనియా చేరుకున్నారని విదేశాంగశాఖ మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొంది. బుధవారం వారు ఢిల్లీకి రానున్నారని వెల్లడించింది. మరోవైపు టెహ్రాన్లోని భారతీయులు, పబ్లిక్ ఇన్ఫర్మేషన్ అధికారులందరూ సొంత మార్గాల్లో నగరాన్ని వీడిచి సురక్షిత ప్రాంతాలకు వెళ్లిపోవాలని భారత రాయబార కార్యాలయం మరో అడ్వైజరీ జారీ చేసింది.

ఖమేనీ ఎక్కడున్నాడో మాకు తెలుసు ట్రంప్

వాషింగ్టన్: ఇరాన్ సుప్రీం లీడర్ ఆయతుల్లా అలీ ఖమేనీ ఎక్కడ దాక్కున్నారో తమకు తెలుసని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పేర్కొన్నారు. ఇరాన్ బేషరతుగా లొంగిపోవాలని సూచించారు. 'ఖమేనీ మాకు సులభమైన లక్ష్యమే. అయితే ఆయనను ప్రస్తుతానికి చంపాలనుకోవడం లేదు. ప్రజలపైనా, అమెరికా సైనికులపైనా క్షిపణులను ప్రయోగించడాన్ని కోరుకోవడంలేదు' అని తన ట్రూత్ సోషల్ మీడియా వేదికలో ట్రంప్ ప్రకటించారు.

# 108 నిమిషాల్లో 108 సూర్య నమస్కారాలు

ఎంవిపి.కాలనీ (విశాఖపట్నం) : నివాస్ న్యూస్ ప్రతినిధి యోగాంధ్రలో భాగంగా విశాఖలోని ఎయు ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో అల్లూరి జిల్లాకు చెందిన 25 వేల మంది గిరిజన విద్యార్థులు ఒకేసారి సూర్య నమస్కారాలు చేశారు. 108 నిమిషాల్లో 108 సూర్య నమస్కారాలు చేసి గిన్నిస్ రికార్డు నెలకొల్పినట్టు మంత్రి లోకేష్ తెలిపారు. ఆ విషయాన్ని శనివారం అధికారికంగా ప్రకటించనున్నారన్నారు. విద్యార్థుల సూర్య నమస్కార కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడుతూ.. యావత్తు దేశం నేడు విశాఖ వైపు చూస్తోందన్నారు. ప్రతి ఒక్కరూ దేశాన్ని, రాష్ట్రాన్ని, గ్రామాన్ని, కుటుంబాన్ని మార్చాలనే కలలు కని, వాటిని నెరవేర్చుకునేందుకు కష్టపడాలన్నారు. జూన్ 21 తర్వాత అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో వారానికి ఒకరోజు యోగా చేసేలా ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఆంధ్రుల కోరికలన్నీ ప్రధాని తీరుస్తున్నారన్నారు. విశాఖకు రైల్వే జోన్ ఇచ్చారని, ప్రజా రాజధాని అమరావతి పనులు ప్రారంభించారని, ఉత్తరాంధ్ర అభివృద్ధి కోసం ఎన్టిపిసి లాంటి సంస్థలు ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర ఆయుష్ శాఖ మంత్రి ప్రతాప్రావు జాదవ్, రాష్ట్ర గిరిజన శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, ఎంపి సిఎం రమేష్, ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, సిఎస్ విజయానంద్, యోగాంధ్ర నోడల్ అధికారి ఎమ్.టి.కృష్ణబాబు, అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ పాల్గొన్నారు.

# ప్రభుత్వరంగంలోనే విశాఖ స్టీల్

అమరావతి బ్యూరో :నివాస్ న్యూస్ ప్రతినిధి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్కల్యాణ్ రాష్ట్రానికి వస్తున్న ప్రధాని మోడీతో మాట్లాడి విశాఖ స్టీలు ప్లాంటు ప్రభుత్వరంగంలో కొనసాగించేలా ప్రకటన చేయించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. యోగా పేరుతో రాష్ట్ర ప్రజలను మోసగించొద్దన్నారు.


శుక్రవారం విజయవాడలోని బాలోత్సవభవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు డి.రమాదేవి, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బి.బలరామ్తో కలిసి ఆయన మాట్లాడారు. రెండు రోజులుపాటు పార్టీ రాష్ట్ర కమిటీ, రెండురోజులు పార్టీ రాష్ట్ర విస్తృత సమావేశం జరిగాయని పేర్కొన్నారు. వీటిల్లో ప్రస్తుత పరిస్థితులపై చర్చించి భవిష్యత్ కర్తవ్యాలు, ఆందోళనా కార్యక్రమాలు రూపొందించడంతోపాటు పలు తీర్మానాలు చేసినట్లు తెలిపారు. ప్రధాని రాష్ట్రానికి వస్తున్న నేపథ్యంలో ఇక్కడ ఉన్న సమస్యలను ముఖ్యమంత్రి ఆయన దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. ముఖ్యంగా విశాఖ స్టీలు ఫ్యాక్టరీ ప్రభుత్వ రంగంలో ఉంటుందా, ప్రైవేటు రంగంలోకి పోతుందా అనే అనుమానాలు పెద్దఎత్తున ఉన్నాయని తెలిపారు.

# సీతకి వయసు తో వచ్చిన కష్టాలు పాపం..!



సీతారామం సినిమా తో తెలుగు లో ఒక్కసారిగా పాపులారిటీని సొంతం చేసుకున్న ముద్దుగుమ్మ మృణాల్ ఠాకూర్. హిందీలో ఈమె సినిమాల్లో ఎంట్రీ ఇచ్చి చాలా కాలం అయ్యింది.. అంతకు ముందే సీరియల్స్ లో కూడా ఈ అమ్మడు చాలానే పాపులారిటీని సొంతం చేసుకుంది. కానీ ప్రస్తుతం దక్కిన స్టార్ డమ్.. సూపర్ హిట్ మాత్రం ఆమెకు ఇన్నాళ్ల సినీ కెరీర్ లో దక్కలేదనే చెప్పాలి. దుల్కర్ సల్మాన్ హీరోగా హను రాఘవపూడి దర్శకత్వంలో రూపొందిన సీతారామం సినిమాలో సీత పాత్రకు అచ్చు గుద్దినట్లుగా అద్భుతంగా సెట్ అవ్వడంతో ప్రతి ఒక్కరు కూడా ఫిదా అయ్యారు.. ఇంకా కూడా అవుతూనే ఉన్నారు. ప్రస్తుతం టాలీవుడ్ లో వరుసగా సినీ ఆఫర్లు దక్కించుకుంటున్న ముద్దుగుమ్మ మృణాల్ ఠాకూర్ తాజాగా ఒక ఇంటర్వ్యూలో వెల్లడించిన విషయాలు ఆసక్తికరంగా మారాయి. ఒక పాత్ర కోసం వేశ్య గృహంలో ఉండాల్సి వచ్చిందని చెప్పిన మృణాల్ ఠాకూర్ కెరీర్ ఆరంభంలో తాను ఎదుర్కొన్న సవాళ్లు గురించి పలు ఆసక్తికర విషయాలను చెప్పింది. ఇదే సమయంలో ఆమె తన వయసు గురించి కాస్త అసహనంతో మాట్లాడింది. నా వయసు ప్రస్తావన వచ్చిన ప్రతి సారి కూడా చాలా మంది పెళ్లి గురించి అడుగుతూ ఉంటారని.. ప్రేమ లో పడలేదా అంటూ ఆశ్చర్యంగా ఫేస్ పెడతారు అంటూ మృణాల్ పేర్కొంది. నా వయసు 30 ఏళ్లు అంటూ చెప్పగానే మీరు పెళ్లి చేసుకోవాల్సిన సమయం వచ్చినట్లుంది.. పెళ్లి పై మీ యొక్క అభిప్రాయం అంటూ చాలా మంది ప్రశ్నలతో ముంచెత్తుతున్నారు. ఎన్నో సార్లు సమాధానం చెప్పినా కూడా ప్రేమ గురించి నన్ను ఎప్పుడూ ఎవరో ఒకరు ప్రశ్నిస్తూనే ఉన్నారు. ప్రేమ గురించి నాకంటూ ఒక అవగాహణ ఉందని మృణాల్ పేర్కొంది.

# వెబ్ సిరీస్ లో ఊర్మిళ దుమారం తప్పదా?



బాలీవుడ్ బ్యూటీ ఊర్మిళ మండోత్కర్ నాలుగేళ్లగా సినిమాలకు దూరంగా ఉంటోన్న సంగతి తెలిసిందే. అవకాశాలు రాక...సరైసనన పాత్రలు దొరకక గ్యాప్ ఇచ్చిందా? అన్నది క్లారిటీ లేదు గానీ..ఊర్మిళ తెరపై ఎప్పుడు కనిపించినా ఓ సంచలనమే అన్నది వాస్తవం. యాభైకి చేరువలోనూ ఊర్మిళ ధగధగల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. వెండి తెరపై మెరిసిన అమ్మడు బుల్లి తెరపైనా తనదైన మార్క్ వేసింది. పలు రియాల్టీ షోలను హోస్ట్ చేసి ఐడెంటీ వేసింది. ప్రస్తుతం డిడ్ సూపర్ మామ్స్ సీజన్ –3రని హోస్ట్ చేస్తోంది. తాజాగా ఊర్మిళ వెబ్ సిరీస్ లకు సై అనేసింది. 'తివారీ' అనే వెబ్ సిరీస్ కి కమిట్ అయినట్లు తెలుస్తోంది. ఇందులో ఆమె ద్విపాత్రాభినయం చేస్తుంది. తల్లి –కుమార్తె నేపథ్యంలో సాగే స్టోరీ కావడంతో ఆ రెండు పాత్రలు కూడా ఆమె పోషిస్తుందిట. పాత్రలకు సంబంధించి ప్రత్యేకంగా శిక్షణ కూడా తీసుకుంటుందిట. గత ఆరు నెలలుగా అదే పనిలో బిజీగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఈ పాత్రల గురించి స్పందించింది. ' నాలోని నటికి తివారీ సవాల్ విసురుతుంది. ఇందులో అనుబంధాలే కాదు.. ఊహించని మలుపు యాక్షన్ సన్నివేశాలు..రొమాంటిక్ సీన్లు ఉంటాయని' రివీల్ చేసింది. మొత్తానికి ఊర్మిళ సెకెండ్ ఇన్నింగ్స్ లోనూ గట్టిగానే ఊపేటట్లు కనిపిస్తుంది. స్టార్ హీరోయిన్ గా కొనసాగినంత కాలం బాలీవుడ్ ని ఓ ఊపు ఊపేసింది. ఆ తర్వాత ఒక్కసారిగా చల్లబడింది. కొంత కాలంగా సరైన అవకాశాలు రావడం లేదు. ఈ క్రమంలో కొంత గ్యాప్ వచ్చింది. మళ్లీ ఇప్పుడు ఓటీటీని షేక్ చేయడానికి రెడీ అవుతోంది. ప్రస్తుతం వెబ్ సిరీస్ ల్లోకి స్టార్ హీరోయిన్లు సైతం ఎంట్రీ ఇస్తున్నారు. ఈక్రమంలో అక్కడా పోటీ వాతావరణం కనిపిస్తుంది. ఒకరికొకరు పోటీ పడుతూ సత్తా చాటుతున్నారు. వెండి తెరను మించి ఓటీటీ బోల్డ్ కంటెంట్ లో విచ్చలవిడిగా నటించడానికి ఎలాంటి అడ్డంకులు పెట్టడం లేదు. ఛాన్స్ ఇవ్వాలే గానీ.. దర్శకుడి సృతజాన్మతకని మించి పెర్పార్మెన్స్ ఇస్తున్నారు. మరి ఆ రకంగా ఊర్మిళ కూడా రేసులో నిలుస్తుందా? అన్నది చూడాలి. ఊర్మిళ తెలుగులోనూ అంతే ఫేమస్. ఆమె 'అంతం'..'గాయం'..'అనగనగా ఒక రోజు' లాంటి తెలుగు చిత్రాల్లో నటించిన సంగతి తెలిసిందే.

# మంచి ఆఫర్లు రాబడుతున్న 'బాయ్ ఫ్రెండ్ ఫర్ హైర్'



'బాయ్ ఫ్రెండ్ ఫర్ హైర్' సినిమా అక్టోబర్ 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. విడుదల తేదీ దగ్గర పడుతుండడంతో మేకర్స్ ప్రచార కార్యక్రమాలను వేగవంతం చేస్తున్నారు. ఇప్పటివరకు ఈ చిత్రం నుంచి వచ్చిన ప్రమోషనల్ కంటెంట్ సోషల్ మీడియా సర్కిల్స్ లో మంచి సంచలనం సృష్టించింది. చిత్రాన్ని ఎక్కువ మంది ప్రేక్షకులను చేరుకోవడానికి మేకర్స్ తమ ప్రయత్నాలను రెట్టింపు చేస్తున్నారు. ఇంతకుముందు విడుదల చేసిన క్రేజీ ట్రైలర్ మరియు ప్రమోషనల్ సాంగ్ సినిమాపై భారీ హైప్ క్రియేట్ చేశాయి. ఇది బయ్యర్ల నుండి మంచి ఆఫర్లు రావడానికి దోహదపడినట్లు సమాచారం. 'బాయ్ ఫ్రెండ్ ఫర్ హైర్' చుట్టూ నెలకొన్న హైప్ దృష్ట్యా ఈ సినిమా ఆంధ్ర నైజాం మరియు సీడెడ్ ఏరియాలకు బయ్యర్లు సుమారు 3 కోట్ల కోట్ చేస్తున్నట్లు తెలుస్తోంది. యునిక్ కాన్సెప్ట్.. ప్రత్యేకమైన కథనం ప్రేక్షకులకు విభిన్నమైన అనుభూతిని ఇస్తుందని సినీ వర్గాలు తెలిపాయి. ముఖ్యంగా సినిమా ప్రీ క్లైమాక్స్ పార్ట్ ఎప్పుడూ చూడని ఎమోషన్స్ తో ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఉందని అంటున్నారు. అలాగే సంగీతం సినిమాటోగ్రఫీ మరియు క్రిస్పీ ఎడిటింగ్ ప్రేక్షకులను కట్టిపడేస్తాయని పేర్కొంటున్నారు. దీన్ని బట్టి చూస్తే 'బాయ్ ఫ్రెండ్ ఫర్ హైర్' సినిమా మంచి బిజినెస్ డీల్ తో ముగించే అవకాశం ఉందని అనుకోవచ్చు. సంతోష్ కంభంపాటి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ రొమాంటిక్ కామెడీ ఎంటర్టైనర్ లో విశ్వంత్ – మాళవిక సతీషన్ హీరోహీరోయిన్లుగా నటించారు. ఫ్రైమ్ షో ఎంటర్టైన్మెంట్స్ మరియు స్వస్తిక సినిమా బ్యానర్స్ పై నిరంజన్ రెడ్డి – వేణు మాధవ్ పెద్ది సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మించారు.

నివాస్ సినిమా న్యూస్



ఈశాన్యామహేశ్వరి హాట్ ఇన్ రెడ్